ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 12 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 256 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: నవమి - 11:56:33 వరకు నక్షత్రంమాఘ - 27:27:08 వరకు కరణంగర - 11:56:33 వరకు, వణిజ - 23:27:51 వరకు పక్షంకృష్ణ యోగంశుక్ల - 09:53:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' సర్వేలో ద్వారా గుర్తింపు

హైదరాబాద్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కింద కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' సర్వేలో తెలంగాణ రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌కు అరుదైన జాతీయ గుర్తింపు దక్కింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి

మిగతా 2లో..

ఏఐతో అద్భుతాలు..

మరో పదేళ్లలోపు కేన్సర్, గుండెజబ్బులు చరిత్రలోకే..

ఆంథ్రోపిక్ సీఈఓ అమోడాయ్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): కేన్సర్, ఆల్జీమర్స్, గుండె జబ్బులు, మానసిక సమస్యలు.. ఇవన్నీ పదేళ్లలోపు కాలగర్భంలో కలిసిపోతాయని క్లాడ్ ఏఐ రూపకర్త, ఆంథ్రోపిక్ సీఈఓ దారియో అమోడాయ్ అన్నారు. "ఇవి అరుదైన వ్యాధులేమీ కావు, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలను ప్రభావితం

మిగతా 2లో..

దిల్లీలో భారత్ మ్యూజియం

- 3 వేల కోట్లతో మ్యూజియం ఏర్పాటు
- చిరు వ్యాపారులకు లోన్ సదుపాయం
- రబీ సీజన్‌లో ఎరువుల కోసం సబ్సిడీ
- 62,370 కోట్ల సబ్సిడీకి కేంద్రం ఆమోదం
- ముద్రా యోజనకు రూ. 5,000 కోట్లు
- స్టాండ్-అప్ ఇండియాకు 4,111 కోట్లు
- నోయిడా మెట్రో కారిడార్ విస్తరణ..
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): దేశంలో సాంస్కృతిక వారసత్వం, పట్టణ రవాణా, రైతుల సంక్షేమం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ మీటింగ్ లో 5 ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. న్యూదిల్లీలో భారీ మ్యూజియం ఏర్పాటు, నోయిడా మెట్రో విస్తరణ, రబీ సీజన్‌కు ఎరువుల సబ్సిడీలతో పాటు చిన్న వ్యాపారాలు, మహిళలకు

మిగతా 12లో..

నేనూ, రాహుల్ నయా పైసా తీసుకోలేదు

నేషనల్ హెరాల్డ్ వ్యవహారంపై సోనియా తన ఆత్మకథ 'బిలాంగింగ్ లో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాసిన తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' మార్కెట్లోకి విడుదలయ్యాక రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఎన్నో సంఘటనల గురించి తెలియని విషయాల గురించి సోనియా గాంధీ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఇందులో భాగంగానే సుదీర్ఘ కాలంగా నడుస్తున్న నేషనల్ హెరాల్డ్ కేసు గురించి కూడా సోనియా గాంధీ తన వైఖరిని పుస్తకంలో స్పష్టంగా వెల్లడించారు. భారత తొలి ప్రధాని

మిగతా 2లో..





దేశంలో భారతీయ జనతా పార్టీని (బీజేపీ) సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా, బలం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన 'జాతీయ విద్యా దినోత్సవం', 'మైనార్టీ సంక్షేమ దినోత్సవం' వేడుకల్లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కారు ఢిల్లీ చేరగానే కమలంగా

మారిపోతోంది

తెలంగాణ గల్లీ కారు.. ఢిల్లీ చేరగానే మోదీ కమలం

ప్రజాపాలనలో మైనారిటీలకు సముచిత స్థానం

కాంగ్రెస్ ప్రభుత్వంలో 4 శాతం రిజర్వేషన్లు

సచార్ కమిటీ సూచనలతో ప్రత్యేక రిజర్వేషన్

మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం రేవంత్

జాతీయ విద్యా, మైనారిటీల సంక్షేమ దినోత్సవం

హైదరాబాద్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): తెలంగాణ గల్లీ నుంచి వెళ్లిన కారు ఢిల్లీకి చేరగానే మోదీ కమలంగా మారిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన బీఆర్ఎస్, బీజేపీ అంతర్గత బంధాన్ని ఎండగట్టారు. దేశంలో బీజేపీతో కొట్లాడే అసలైన సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. స్వతంత్ర పోరాటం చేసిన ఏకైక చరిత్ర కలిగిన కాంగ్రెస్ పేదలు, మైనారిటీలకు ఓటు హక్కు కల్పిస్తే, బీజేపీ ఆ హక్కును కాలరాయాలని చూస్తోందని మండిపడ్డారు.

మిగతా 2లో..

నాగార్జున హీరో లాంటి నిర్ణయం తీసుకున్నారు

- తమ్మిడికుంట అభివృద్ధిలో భూమిని విస్తరించాం
- ప్రభుత్వ నిర్ణయాలు కొందరికి నష్టం కలగొచ్చు
- అందరూ రాష్ట్ర అభివృద్ధిలో కలిసి రావాలి
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తమ్మిడికుంట చెరువును ప్రారంభించిన సీఎం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న హీరో నాగార్జున



హైదరాబాద్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): మాదాపూర్‌లో హైడ్రా పునరుద్ధరించిన తుమ్మిడికుంట చెరువును ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువును చాలా అందంగా తీర్చిదిద్దారని హైడ్రా అధికారులపై ప్రశంసలు కురిపించారు. నగరంలో చెరువులను చూసి తాను చాలా బాధపడేవాడ్ని..తుమ్మిడికుంట చెరువు కూడా దుర్గంధంతో నిండిపోయేదని అన్నారు. విదేశాలకు వెళ్లేటప్పుడు ఎందుకు మన దేశం అలా ఉండదు.. మన సిటీ అలా ఉండదు అని మనసులో అనిపించేది.. ఈ లేక్ చూస్తుంటే అలా ఉంది కదా అనిపిస్తుంది.. సీఎం రేవంత్ రెడ్డి గారికి ఒక సంకల్పం... చెరువులు, నదులు అంటే ఆయనకు చాలా ఇష్టం.. వాటిని ఎలాగైనా సరే పునరుద్ధరించాలి, వాటిని సుందరీకరించాలి అని భావిస్తారు.. ఆయన సంకల్పం కోసమే హైడ్రాను ప్రారంభించారు.. ఈ క్రమంలో కొన్ని గీతలను కూడా దాటారు.. దీనిపై చాలా వ్యతిరేకత ఎదుర్కొన్నారు.. కానీ, ఉద్యోగ ధర్మం నిర్వర్తించాలంటే దీనిని ఎదుర్కొవాలి.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి చాలా సహనం.. నేను తొలిసారి ఆయనను కలిసినప్పుడు నేను మైండ్‌లో వేరే ఆలోచనతో వెళ్లాను.. కానీ, నన్ను కూర్చోబెట్టి చాలా చక్కగా ఒప్పించారు.. సహనంతో వివరించారు.. దీంతో నేను సిటీ కోసం ఏదైనా చేయాలనే నిర్ణయానికి వచ్చాను.. హైదరాబాద్ నగరంలో 2000 చెరువులను ఇలాగే పునరుద్ధరిస్తే మనకు నీటి సమస్య ఉండదు.. నగరానికి అవసరమైన 42 టీఎంసీల నీళ్లు సులభంగా వస్తాయి.. తుమ్మిడికుంట పునరుద్ధరణతో ఇక్కడ భూగర్భ జలాలు 4 మీటర్లు పెరిగాయని

మిగతా 2లో..



ఇకపై నో ఇంటర్..

రాష్ట్రంలో 10 +2 విధానం

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ

హైదరాబాద్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం విద్యా విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టింది వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో టెన్ ప్లస్ టూ (10 ం2) విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విద్యాశాఖపై బుధవారం నిర్వహించిన సమీక్ష

మిగతా 2లో..



ఆంధ్రాకు నీళ్లు తెలంగాణకు

ఎక్కిళ్లు ఎందుకు?

నీటిని ఏపీ ఎత్తిపోస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఉంది

నీళ్లు ఎత్తిపోయకుండా రేవంత్ కిందకి వదిలిపెట్టారు

పక్కన నీళ్లున్నా మన ప్రాజెక్టులు ఎందుకు ఎండాయి?

వర్షాలు లేకున్నా ఆంధ్రా ప్రాజెక్టులు ఎలా నిండాయి?

శ్రీశైలం నీటిని బాబు కుప్పం వరకు తీసుకెళ్లారు

పక్కనే ఉన్న పాలమూరు ఎందుకు ఎండిపోతోంది?

ఇది దేవుడిచ్చిన కరవు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరవు

ప్రకృతి తెచ్చిన కరవు కాదు. పాలకుల వికృతి కరవు

మూడేళ్ల పాలనలో నాలుగున్నర లక్షల కోట్ల అప్పు

మిగిలిన రైతు రుణమాఫీ ప్రభుత్వం పూర్తి చేయాలి

నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ తీవ్ర విమర్శలు

నిర్మల్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): నిర్మల్‌లో జరిగిన బీఆర్ఎస్ రైతు గర్జన సభ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మల్ సరస్వతి మాత కొలువుదీరిన పుణ్యభూమి అని అన్నారు. ఈ చారిత్రక ప్రదేశానికి, కేసీఆర్ ఉద్యమానికి అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం వస్తుందని మొదట చెప్పింది ఇక్కడేనని కేటీఆర్ గుర్తుచేశారు.

మిగతా 12లో..

రష్యా, ఉక్రెయిన్ చర్చల్లో కీలక పురోగతి

యుద్ధ ఖైదీలను అప్పగింతకు పరస్పర అంగీకారం

అబుదాబి వేదికగా రష్యా, ఉక్రెయిన్ శాంతి చర్చలు..

అమెరికా మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల కీలక భేటీ!

న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా అబుదాబి వేదికగా జరిగిన చర్చల్లో కీలక ముందడుగు పడింది. అమెరికా మధ్యవర్తిత్వంతో రెండు రోజుల పాటు జరిగిన ఈ చర్చల్లో, భారీ స్థాయిలో యుద్ధ ఖైదీల మార్పిడికి ఇరు దేశాలు అంగీకరించినట్లు అధికారులు బుధవారం పేర్కొన్నారు. మానవతా

మిగతా 12లో..

ప్రైవేట్ కు దీటుగా సర్కార్ బడులు

ప్రతి నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్

పిల్లలకు ప్రభుత్వం నుంచి అన్నీ ఉచితం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హనుమకొండ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): ప్రైవేట్ స్కూళ్లలో ఉండే సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లోనూ అందుబాటులోకి వస్తే ఎలా ఉంటుంది..? పిల్లలకు మంచి చదువుతో పాటు యూనిఫాం, పుస్తకాలు, రవాణా, భోజనం కూడా ఉచితంగా లభిస్తే తల్లిదండ్రులకు ఎంత ఉపశమనం కలుగుతుంది..? తెలంగాణలో ఇలాంటి లక్ష్యంతో కొత్త విద్యా విధానాన్ని తీసుకొస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హనుమకొండ జిల్లా కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.

మిగతా 12లో..



మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు తీవ్ర అస్వస్థత

మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా అస్వస్థత

కార్డియో-న్యూరో సెంటర్‌లో చికిత్స..

న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు స్పృహతప్పి పడిపోయినట్లు సమాచారం. కొద్ది నిమిషాల పాటు అపస్మారక స్థితిలో ఆయన్ను పీసీఆర్ వాహనంలో ఇంటికి తీసుకెళ్లారు భద్రతా సిబ్బంది. ఆ తర్వాత ఐఎల్బీఎస్ వైద్య బృందం, ఎయిమ్స్ వైద్యుడు

మిగతా 12లో..

సంపాదకీయం


ఎక్కడి సమస్య అక్కడే!?

దీపావళి పండుగ సంబరాలు ముగిసినా, దేశ రాజధాని ఢిల్లీని మాత్రం కాలుష్యం వదలడం లేదు. పండుగ రాత్రి పెద్ద ఎత్తున టపాసులు కాల్చడంతో నగరమంతా పొగ కమ్ముకుంది. ఇప్పటికే కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న ఢిల్లీ ప్రజలకు దీపావళి టపాసులు మరింత సమస్యగా మారాయి. గాలి నాణ్యత ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై దట్టమైన పొగ అలుముకోవడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కూడా సరిగా కనిపించని పరిస్థితి ఏర్పడింది. దీపావళి రాత్రి 10 గంటల సమయంలో ఢిల్లీ మొత్తం గాలి నాణ్యత సూచీ 371కి చేరింది. నగరంలోని 20 పర్యవేక్షణ కేంద్రాల్లో గాలి నాణ్యత 'తీవ్రమైన' స్థాయికి పడిపోయింది. సోనియా విహార్‌లో అత్యధికంగా 463 నమోదవగా, జహంగీర్‌పురిలో 450గా నమోదైంది. సుప్రీంకోర్టు ఆదేశాలు, ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఉన్నప్పటికీ చాలా ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు. దీంతో ఒక్కసారిగా కాలుష్యం పెరిగిపోయింది. దీపావళి రాత్రి కాలుష్యం ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిమితులకు 66రెట్లు ఉందన్న ఈ లెక్కలన్నీ కూడా, ఢిల్లీ దాని పరిసర ప్రాంతాల్లోని సగానికి పైగా పొల్యూషన్ మానిటరింగ్ స్టేషన్ల నుంచి డేటా రాకపోయిన తరువాతే. కాలుష్యాన్ని లెక్కగట్టే ఈ స్టేషన్లు దీపావళినాడే పనిచేయకపోవడానికి కారణం ఏమైవుంటుందో ఊహకు అందనిదేమీ కాదు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకూ కీలకవివరాలు నమోదు కాకుండాపోవడం వెనుక, పరికరాల వైఫల్యం ఉన్నదని ఎవరూ అనుకోరు. వాటి సామర్థ్యాన్ని మించి కాలుష్యం ఉండటంతో అవి షాక్ తిన్నాయో, డేటా మాయం చేస్తే కాలుష్యం కూడా మాయమైపోతుందని అధికారులూ పాలకులూ అనుకున్నారో తెలియదు. ప్రైవేటు సంస్థలు లేదా అంతర్జాతీయ యాప్‌లు చూపించే డేటాకూ అధికారిక డేటాకూ మధ్య తేడాలు ఉండవచ్చు, లెక్కించే విధానాలు వేర్వేరు కావచ్చు. కొన్ని ప్రాంతాల్లో ఏక్యూఐ నాలుగుసంఖ్యల్లో ఉన్నంతమాత్రాన నగరం మొత్తం ఆ స్థాయి కాలుష్యాన్ని ఎదుర్కొందని ఎవరూ అనడం లేదు. కానీ, అత్యంత కీలకమైన రోజున, కాలుష్యాన్ని గణించే ప్రమాణాలు కనబడకపోవడం మాత్రం ప్రభుత్వాన్ని అనుమానించేందుకు అవకాశం కల్పిస్తుంది. హిందువుల పండుగ దీపావళితో ముడిపెట్టే మీరు ఎప్పుడూ కాలుష్యం గురించి ఎందుకు మాట్లాడతారు? అని ఢిల్లీ బీజేపీ నాయకులు ఆప్, కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. అందువల్ల, కాలుష్యం గురించి ఎవరూ అడగకుండా చేయడానికే ఢిల్లీ ప్రభుత్వం డేటా దాచేసిందని అక్కడి ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. తనను మళ్ళీ తప్పుదోవపట్టిస్తున్నారని సర్వోన్నతన్యాయస్థానమూ బాధపడవచ్చు. 20 కొత్త మానిటరింగ్ స్టేషన్లను ఢిల్లీకి అత్యంత దూరంలో నిర్మించడం, వాటిమీద నీరుచల్లడం కూడా ప్రజలను మోసం చేయడానికేనన్న ఆప్ నాయకుల వాదనను కూడా జనం నమ్మేందుకు వీలుంది. దీపావళి ముందురోజుకే ఢిల్లీ కాలుష్యం ప్రమాదకర దశలోకి చేరింది. అందుకు పంజాబ్‌లో పంటవ్యర్థాలు తగలబెట్టడం సహా చాలా కారణాలు ఉండవచ్చు. అయినా, అనేకానేక రూపాల్లో కమ్ముకున్న ఈ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం కోర్టుకు చెప్పుకొని, పలు ఆంక్షలు, నియంత్రణలతో బాణాసంచాకు అనుమతి సాధించింది. తాము నిర్దేశించిన ఆ కొద్దిగంటల్లోనే ఢిల్లీ ప్రజలు టపాసులు కాల్చుకుంటారని బహుశా తీర్పుచెప్పిన న్యాయమూర్తులు కూడా నమ్మివుండరు. ఉదయం ఒకగంట, రాత్రి ఓ రెండుగంటపాటు మాత్రమే టపాసులు కాల్చుకోవచ్చునని కోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర ఉల్లంఘనకు గురైంది. కొన్ని ప్రాంతాల్లో రోజంతా, అర్ధరాత్రి దాటిన తరువాత కూడా టపాసులు కాల్చినందున, గాలి నాణ్యత దారుణంగా పడిపోయి, కొన్ని చోట్ల ఎక్యూఐ 2200వరకూ ఉండటంలో ఆశ్చర్యమేమీ లేదు. గ్రీన్‌క్రాకర్స్ పేరిట ఇచ్చిన అనుమతి కూడా వ్యాపారులు, అధికారుల చేతివాటంతో తీవ్రంగా దుర్వినియోగమైంది. ప్రజలు వాటినే పూర్తిగా వాడలేదని ఈ ప్రమాదకర పరిస్థితులు తెలియచెబుతున్నాయి. దీపావళి రాత్రి పీఎం 2.5స్థాయి, సల్ఫర్ డయాక్సయిడ్ స్థాయి ఊహకు అందనంతగా పెరిగిపోయాయి. టపాసుల పెట్టెలపై క్యూఆర్ కోడ్లు, ప్రత్యేక విక్రయకేంద్రాల వంటి కోర్టు ఆదేశాలన్నీ నామమాత్రమైపోయి, బాణాసంచాను అనుమతించిన న్యాయస్థానాన్ని ప్రజలు సోషల్ మీడియాలో తప్పుబట్టే పరిస్థితి ఏర్పడింది. తప్పుడు కాలుష్య సమాచారం అన్ని వ్యవస్థల పనితీరునూ దెబ్బతీస్తుంది, పరిష్కారమార్గాల సరికొత్త అన్వేషణకు ఆటంకం ఏర్పడుతుంది. ప్రజలకు, మరీముఖ్యంగా దీపావళినాడు టపాసులు కాల్చిన వారికి వాస్తవం తెలియడం అవసరం. కాలుష్యాన్ని దాచేయడం వల్ల ప్రభుత్వమే ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టినట్టు అవుతుంది. ఈ కలుషిత గాలితో ముమ్మాటికీ ప్రానాపాయమే. మరి ఈ కాలుష్య నివారణకు ఎందుకు సరైన చర్యలు తీసుకోలేక పోతున్నారు? అధికారులు సరైన ప్రణాళికలు ఎందుకు చేపట్టలేక పోతున్నారు? ఇంకా ఎన్నాళ్ళు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారు? ఇకనైనా అధికారులు మేల్కొని కాలుష్య నివారణకు స్పష్టమైన చర్యలు చేపట్టాలని నిపుణులు కోరుకుంటున్నారు.

నేనూ, రాహుల్ నయా పైసా తీసుకోలేదు

మొదటిపేజీ తరువాయి..

జవహర్‌లాల్ నెహ్రూ 1938లో ప్రారంభించిన నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించడం అవసరం అని తాము భావించామని తెలిపారు. అయితే ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరణ ప్రక్రియ (రివైవల్ ప్రాసెస్) ద్వారా తన కుమారుడు రాహుల్ గాంధీ కానీ, తాను కానీ ఒక్క పైసా కూడా లబ్ధి పొందలేదని తేల్చిచెప్పారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి అధికార బీజేపీ ఆరోపణలు చేయడంతో పాటు దోషులుగా నిలబెట్టే ప్రయత్నాలు కూడా చేస్తోందని సోనియా విమర్శించారు. బీజేపీ తన కుమారుడు రాహుల్ గాంధీని టార్గెట్‌గా చేసుకొని వేధించిన తీరును కళ్లారా చూడటం తన వల్ల కాలేదన్నారు. తన కుమారుడి ప్రతిష్ఠను మసకబార్చేందుకు పెద్ద ఎత్తున ఫండ్ క్యాంపెయిన్స్ నిర్వహించాయని, వెనుక ఎన్నో కుట్రలు జరిగాయని ఆమె ఈ పుస్తకంలో పేర్కొన్నారు. తమపై కేసులు నమోదు చేయగా, 2015 డిసెంబరులో బెయిల్ కోసం కోర్టుకు హాజరైనట్లు సోనియా గాంధీ తెలిపారు. నాలుగేళ్ల తర్వాత ప్రభుత్వ ఆదేశాలతో ఈడీ మరో విచారణ ప్రారంభించిందని ఆరోపించారు. 12 ఏళ్లకుపైగా కొనసాగుతున్న ఈ వ్యవహారంపై ఇప్పటికీ కోర్టులో విచారణ జరుగుతోందని వివరించారు. రాహుల్ గాంధీపై 8 రాష్ట్రాల్లో 30 కిపైగా కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని చెప్పుకొచ్చారు. కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరిగేలా చేసి రాహుల్ రాజకీయ కార్యకలాపాలకు ఆటంకం కలిగించాలన్నదే దీని వెనుక ఉద్దేశం అని సోనియా పుస్తకంలో వివరించారు. అయితే ఆ ప్రయత్నాలేవీ రాహుల్‌ను రాజకీయంగా నిలువరించలేకపోయాయని అన్నారు. 2023లో కొన్ని మోసాలకు పాల్పడిన వ్యక్తుల పేర్లను ప్రస్తావిస్తూ వారిలో పలువురికి 'మోదీ' ఇంటిపేరు ఉందని వ్యాఖ్యానించగా రాహుల్‌పై కేసు నమోదైందని, రెండేళ్ల జైలు శిక్ష తీర్పుతో ఎంపీ నివాసాన్ని ఖాళీ చేసిన సందర్భాన్ని కూడా పుస్తకంలో గుర్తుచేసుకున్నారు. ఇదే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ కాళ్ల కింద నేల కదులుతోందని (పరిస్థితులు పూర్తిగా మారిపోయాయనే అర్థంలో), ఈ పాలన శాశ్వతంగా కొనసాగదని తాను నమ్ముతున్నట్లు బిలాంగింగ్ పుస్తకంలో సోనియా గాంధీ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే వారి అభద్రతా భావాన్ని స్పష్టంగా బయటపెడుతున్నాయని విమర్శించారు. "ప్రభుత్వం తన ప్రజాదరణ, అధికారం చెక్కుచెదరలేదని ప్రచారం చేసుకోవచ్చు. కానీ నా నమ్మకం ప్రకారం వారి అడుగుల కింద నేల జారిపోయింది. ప్రధాన మీడియా వారివైపే ఉన్నప్పటికీ, ప్రభుత్వ చర్యలే వారిలోని అభద్రతా భావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. నియంతృత్వ పాలనలు శాశ్వతంగా ఉండలేవు. అధికార దుర్వినియోగం అనివార్యమైన పరిణామాలకు దారితీస్తుంది. చివరికి అదే పతనానికి కారణమవుతుంది. ఎంత పెద్ద శక్తులైనా కాలక్రమేణా కూలిపోవడం ఖాయం" అని సోనియా గాంధీ చెప్పారు.



ఇకపై నో ఇంటర్..

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో సీఎం ఈ మేరకు ఆదేశించారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని ఉద్ఘాటించారు. ఏ ఒక్క విద్యార్థి నష్టపోకూడదనేది తమ ఆలోచన అని సీఎం పేర్కొన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి టెన్ ప్లస్ టూ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్లస్ టూ నుంచి నైపుణ్యంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుంచి 4 వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8 వరకు సెకెండరీ, తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉన్నత విద్యగా పరిగణించి ప్రత్యేక విద్యను అందించాలని ఆదేశించారు. విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అలాగే, అద్దె భవనాల్లో సంక్షేమ హాస్టల్స్‌ను నిర్వహించకూడదని, సొంత భవనాలు ఉండాలని స్పష్టం చేశారు.

అలాగే, యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణంలో వేగం పెంచాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అన్నారు. పాలిటెక్నిక్ కోర్సుల ఆధునికీకరణకు నిధుల మంజూరు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నాగార్జున హీరో లాంటి నిర్ణయం తీసుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు.. శిల్పారామం ముందు ఎన్నోసార్లు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాం.. ఒక్క వర్షం పడితే ఆ నీరు మొత్తం ఇక్కడకే వచ్చేస్తోంది.. నేను డ్యాన్సులు చేయడం లేదు కానీ, ఖచ్చితంగా ఇక్కడే నేను షూటింగ్‌లు చేస్తాను.. గత మూడు నాలుగేళ్లుగా వర్షం పడాల్సిన సమయంలో పడటం లేదు.. క్లౌడ్ బరస్ట్‌లు అవుతోంది.. ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి.. నీళ్లు పోవడానికి దారి లేదు.. ఇప్పుడు ఎల్ నినో ఎఫెక్ట్‌తో రోజుకు ఇప్పుడు 6 వేల ట్యాంకర్లు అవసరమవుతున్నాయి.. ఈ సమస్యను ముందుకెళ్లి ఆపకపోతే పెద్దది అవుతుంది.. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో చాలా మంచి పని చేస్తున్నారు.. మనం పిల్లలకు ఇచ్చేది ఆస్తి, సొత్తు ప్రకృతే.. ప్రకృతి సంతోషంగా ఉంటే.. మనం చాలా సంతోషంగా ఉంటాం.. ఈ సంకల్పంతో వెళ్తున్న ముఖ్యమంత్రిగారు ఇలాగే మూసీ పునరుద్ధరణ తర్వాత ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాను.. దాని డిజైన్స్ కూడా చూశాను చాలా బాగున్నాయి" అని అన్నారు. తమ్మిడికుంట చెరువు అభివృద్ధికి నాగార్జున రెండు ఎకరాలు ఇచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 30 ఎకరాలు ఉండగా ఆక్రమణలకు గురై 14 ఎకరాలకు కుంచించుకుపోయిన తమ్మిడికుంట చెరువును హైడ్రా తిరిగి 30 ఎకరాల విస్తీర్ణంలో పునరుద్ధరించింది. రూ.20 కోట్లతో తమ్మిడికుంటను అభివృద్ధి చేసింది. అధికారులు చెరువు సుందరీకరణను పూర్తి చేశారు. చెరువు చుట్టూ 1.2 కిలోమీటర్ల పొడవు వాకింగ్ ట్రాక్ నిర్మించారు. ట్రాక్‌కు ఇరువైపులా మొక్కలు, ల్యాండ్ స్కేపింగ్ చేశారు. సందర్శకుల కోసం బెంచీలు, యోగా వేదిక, రోజ్ గార్డెన్ ఏర్పాటు చేశారు. చెరువుల అభివృద్ధిలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోని గుడిసెలను కోల్పోయినవారికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను సీఎం పంపిణీ చేశారు. ముందుగా ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్దచెరువులో గుడిసెలు కోల్పోయిన 34 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేశారు.



కారు ఢిల్లీ చేరగానే కమలంగా

మారిపోతోంది

మొదటిపేజీ తరువాయి..

చేవెళ్ల సభలో మైనారిటీ 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీ నేతలు, దమ్ముంటే ముందు ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో రద్దు చేసి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. 12 ఏళ్లు గడిచినా 12 శాతం రిజర్వేషన్ హామీని బీజేపీ ఎందుకు నిలబెట్టుకోలేదని సీఎం నిలదీశారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విద్య, సాగునీటి రంగాలకు తొలి ప్రాధాన్యం ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేతృత్వంలో సమగ్ర విద్యా విధానం రూపుదిద్దుకుందని, ఐఐటీలు, ఐటీఐల స్థాపనతో పారిశ్రామిక నైపుణ్యానికి బలమైన పునాది పడిందని కొనియాడారు. ఆ ఐటీఐలను నేడు తమ ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) తీర్చిదిద్దిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల సాఫ్ట్‌వేర్ రంగంలో వైట్ కాలర్ కొలువులు పోయే ప్రమాదం ఉన్నప్పటికీ, నైపుణ్యం అవసరమైన బ్లూ కాలర్ ఉద్యోగాలను ఏఐ ఏమీ చేయలేదని, అందుకే స్కిల్స్ పెంచుకోవడంపై యువత దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గులాం నబీ ఆజాద్ నుంచి షబ్బీర్ అలీ వరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మైనారిటీలకు రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పించిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అజారుద్దీన్‌కు మంత్రి హోదా, షబ్బీర్ అలీకి సలహాదారు బాధ్యతలు ఇచ్చి గౌరవించామన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో దేశ కీర్తిని పెంచిన నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ వంటి మైనారిటీ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు అందించి ఆదుకున్నామని చెప్పారు. యువతలో నైపుణ్యాలు, క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని సీఎం వెల్లడించారు. హైదరాబాద్ పాతబస్తీని ఓల్డ్ సిటీ అనడం కంటే 'ఒరిజినల్ సిటీ' అనడమే సబబని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆ ప్రాంతాన్ని అన్ని విధాలా కాపాడుకునేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఓల్డ్ సిటీ పరిధిలో మెట్రో రైలు పనులను పరుగులు పెట్టిస్తున్నామని, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా చారిత్రక నగరానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. మూసీ తీరంలో సరికొత్త నైట్ ఎకానమీ వ్యవస్థను తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, సమస్యల పరిష్కారంలో ప్రజల సోదరుడిగా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మైనార్టీ విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తోందని, క్రికెట్‌లో రాణించిన సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి గౌరవించామన్నారు. షబ్బీర్, అజారుద్దీన్, ఫిరోజ్‌ఖాన్‌కు టికెట్లు ఇచ్చామని, వాళ్లు గెలవకపోయినా, ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని గుర్తు చేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని, మీరాలం చెరువును అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మూసీలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తున్నామని, మూసీ సుందరీకరణ పూర్తయితే మూసీ, పాతబస్తీని చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తారని వెల్లడించారు. మూసీ సుందరీకరణ పూర్తైతే హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు



హెచ్-1బి, గ్రీన్‌కార్డ్ స్పాన్సర్‌షిప్ నిలిపివేత

విదేశీ టెక్కీలకు ఐబీఎం టెక్ దిగ్గజం భారీ షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి): ప్రముఖ టెక్ దిగ్గజం ఐబీఎం విదేశీ టెక్కీలకు భారీ షాక్ ఇచ్చింది. తమ సంస్థలోనే అతిపెద్ద విభాగమైన ఐబీఎం కన్సల్టింగ్‌లో మెజారిటీ ఉద్యోగాలకు అమెరికా హెచ్-1బీ వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌లను నిలిపివేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. సుమారు లక్షన్నర మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్న ఈ విభాగంలో నైపుణ్యాల లభ్యత, క్లయింట్ల అవసరాలు మారడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఈ పరిణామం ట్రంప్ ప్రభుత్వం చట్టబద్ధ వలసలు, ఉద్యోగ ఆధారిత వీసాలపై నిఘా పెంచుతున్న సమయంలో జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ నిర్ణయం వల్ల ప్రభావం పడే ఉద్యోగులకు ఐబీఎం ప్రత్యామ్నాయాలు సూచించినట్లు కథనాలు పేర్కొన్నాయి. అమెరికా వెలుపల నుంచి సంస్థ కోసం పనిచేయడం కొనసాగించవచ్చు. లేదంటే ఈ ఏడాది చివరిలోగా ఉద్యోగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే హెచ్-1బీ వీసాపై పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఏమిటన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఐబీఎం ప్రతినిధి ఈ పరిణామాన్ని ధ్రువీకరించినట్లు కథనాలు వెల్లడించాయి. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగుల కోసం అమెరికా వీసా కార్యక్రమాల్లో సంస్థ భాగస్వామ్యం కొన్నేళ్లుగా తగ్గుతూ వస్తోందని ప్రతినిధి తెలిపారు. ఉద్యోగుల నైపుణ్యాల లభ్యత, ఖాతాదారుల అవసరాల్లో మార్పుల నేపథ్యంలో కన్సల్టింగ్ విభాగంలోని చాలా ఉద్యోగాలకు వీసా, గ్రీన్‌కార్డు స్పాన్సర్‌షిప్‌ను నిలిపివేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఐబీఎం నిర్ణయం హెచ్-1బీ వీసా దరఖాస్తులతో పాటు పర్మ్ (ప్రక్రియకూ వర్తించనుంది. అమెరికాలో ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు పొందేందుకు సాధారణంగా అనుసరించే మార్గాల్లో పర్మ్ కార్మిక ధ్రువీకరణ ప్రక్రియ తొలి దశ. ఈ విధానంలో సంబంధిత ఉద్యోగానికి అర్హత కలిగిన అమెరికా పౌరులు అందుబాటులో లేరని యజమాని నిరూపించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే హెచ్-1బీ వీసాపై పనిచేస్తూ, సంస్థ ద్వారా శాశ్వత నివాస హోదా పొందాలని ఆశిస్తున్న ఉద్యోగుల పరిస్థితి ఎలా ఉండబోతోందన్నది ఇంకా తెలియరాలేదు. ఈ అంశంపై ఐబీఎం నుంచి మరింత వివరణ కోరినట్లు తెలుస్తోంది. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరంలో ఐబీఎం 1,100కు పైగా హెచ్-1బీ వీసాల కోసం దరఖాస్తు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 30తో ముగిసింది. అయితే వీరిలో ఎంతమంది తర్వాత గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు వెంటనే అందుబాటులోకి రాలేదు. ఇతర టెక్ దిగ్గజాలతో పోలిస్తే ఐబీఎం వీసా దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉంది. 2026 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం నాటికి అమెజాన్ 13,715కు పైగా హెచ్-1బీ వీసాల కోసం దరఖాస్తు చేసింది. ఇది ఐబీఎం సంఖ్యతో పోలిస్తే దాదాపు 11 రెట్లు ఎక్కువ. యాపిల్, మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు కూడా ఐబీఎంతో పోలిస్తే సుమారు నాలుగు రెట్లు అధికంగా వీసాలు కోరాయి. అమెరికాలో హెచ్-1బీ వీసా కార్యక్రమం, ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు విధానాలపై ట్రంప్ ప్రభుత్వం పరిశీలనను ముమ్మరం చేసింది. అక్టోబర్‌లో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక ప్రకటన చేశారు. పర్మ్ కార్యక్రమంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సహా పలు సంస్థలపై సస్పెన్షన్ చర్యలు ఉండవచ్చుని వెల్లడించారు. అమెరికాలో పెట్టుబడులు పెట్టే సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించడంతోపాటు స్థానిక ఉద్యోగులకు అవకాశాలు కల్పించాలని అక్టోబర్ 8న జరిగిన మీడియా సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. పర్మ్ విధానాన్ని దుర్వినియోగం చేశాయన్న ఆరోపణలపై అమెరికా న్యాయశాఖ ఇన్‌స్టాకార్ట్, ఓపెన్ఏఐ సంస్థలతోనూ సెటిల్‌మెంట్లకు వచ్చింది. విదేశీ ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా ఉద్యోగ ప్రకటనలు రూపొందించారన్నది అధికారుల ప్రధాన అభ్యంతరం. అయితే పర్మ్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై ట్రంప్ ప్రభుత్వం చర్యలు తీసుకోనున్న సంస్థల జాబితాలో ఐబీఎం పేరు ఇప్పటివరకు బహిరంగంగా ప్రస్తావనకు రాలేదు.

ఏఐతో అద్భుతాలు..

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్న సమస్యలు... వైద్య రంగానికి ఇప్పటికీ సవాలుగా నిలుస్తున్న సవాళ్లలో ఇవి ప్రధానమైనవి... మనం సరైన దిశలో పయనిస్తే.. శతాబ్దాలుగా మానవాళిని వేధిస్తున్న సమస్యలను పరిష్కరించే ఒక 'అద్భుతాల యుగాన్ని' సృష్టించవచ్చు" అని అమోదాయ్ పేర్కొన్నారు. జీవశాస్త్ర పరిశోధనలు, కొత్త ఔషధాల ఆవిష్కరణ), వైద్య రంగంలో విప్లవాత్మక పురోగతిని అత్యంత వేగవంతం చేయగల సామర్థ్యం ఏఐకి ఉందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. ఈ విషయంలో అమోడాయ్ ఒక్కరే కాదు.. ఇలాంటి బలమైన అంచనాలను ఇతర ఏఐ దిగ్గజాలైన ఎలాన్ మస్క్, గూగుల్ ఏఐ చీఫ్ డెమిస్ హస్సాబిస్ కూడా వ్యక్తం చేస్తున్నారు. ఏఐ ద్వారా ఒక దశాబ్దం పట్టే ఔషధ ఆవిష్కరణ ప్రక్రియను కేవలం కొన్ని వారాల్లోనే పూర్తి చేయవచ్చని, రాబోయే పదేళ్లలో వ్యాధులకు అంతం లేదా అన్ని రోగాలకు నివారణ సాధ్యపడొచ్చని హస్సాబిస్ అభిప్రాయపడ్డారు. 200 మిలియన్లకు పైగా ప్రోటీన్ నిర్మాణాలను మ్యాపింగ్ చేసిన 'ఆల్ఫాఫోల్డ్' సాంకేతికతను ఇందుకు ఉదాహరణగా చూపిస్తూ.. జీవశాస్త్ర పరిశోధనలను ఏఐ ఎంత వేగవంతం చేయగలదో తెలిపారు. ఆల్ఫాఫోల్డ్ అనేది గొప్ప శాస్త్రీయ విజయమే అయినప్పటికీ.. పదేళ్లలో క్యాన్సర్, అల్జీమర్స్ వంటి సంక్లిష్ట వ్యాధులకు ఏఐ పూర్తి పరిష్కారాన్ని కలిగిస్తుందనడానికి ఇది ప్రత్యక్ష నిరూపణ కాదని నిపుణులు అంటున్నారు. మరోవైపు ఎలాన్ మస్క్ .. ఏఐ పురోగతి వల్ల అమెరికా అధ్యక్షుడికి లభించే స్థాయిలో అత్యుత్తమ వైద్య సంరక్షణ భవిష్యత్తులో ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. అయితే, ప్రత్యక్షంగా ఔషధాలను తయారుచేసే నిపుణులు మాత్రం ఈ గడువును అంత సులభంగా అంగీకరించడం లేదు. పదేళ్లలో కేన్సర్ వంటి వ్యాధులను పూర్తిగా రూపమాపడం అసాధ్యమని వెర్టెక్స్ ఫార్మాస్యూటికల్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జెఫ్ లైడెన్ కొట్టిపారేశారు. 10,000 డ్రగ్ కాంపౌండ్‌లను విశ్లేషించేందుకు తమ కంపెనీ దాదాపు 50 ఏఐ కంపెనీలతో కలిసి పనిచేసిందని, అయితే అందులో ఏ ఒక్క ఏఐ కూడా సొంతంగా పనిచేసే ఒక డ్రగ్‌ను కూడా తయారు చేయలేకపోయిందని గుర్తుచేశారు. కంప్యూటర్ తెరపై ఒక కెమికల్ మాలిక్యూల్‌ను వేగంగా గుర్తించినంత మాత్రాన.. 10 నుంచి 12 ఏళ్ల పాటు సాగే సుదీర్ఘమైన క్లినికల్ ట్రయల్స్, జంతువులపై పరీక్షలు, మానవులపై చేసే ప్రయోగాలు, ప్రభుత్వ నిబంధనల ఆమోదం వంటి కీలక దశలను దాటుకుని వెళ్లలేమని ఫార్మా దిగ్గజాలు స్పష్టం చేస్తున్నారు. కంప్యూటర్ స్క్రీన్‌పై ఆశాజనకంగా కనిపించే ఒక మాలిక్యూల్‌ను కనుగొనడం ప్రాథమిక అడుగు మాత్రమే. అది సురక్షితమైనదా? అసలు వ్యాధిపై సమర్థవంతంగా పనిచేస్తుందా? అనేది నిర్ధారించడానికి ల్యాబ్‌లు, జంతువులు, ఆ తర్వాత మానవులపై సుదీర్ఘ క్లినికల్ ట్రయల్స్ తప్పనిసరి. ఏఐ చికిత్సల అన్వేషణను వేగవంతం చేయగలదేమో గానీ, ఈ కీలక దశలను లేకుండా చేయలేదు. కాగ్నిటివ్ సైంటిస్ట్ గ్యారీ మార్కస్, కార్డియాలజిస్ట్, డిజిటల్ మెడిసిన్ నిపుణుడు ఎరిక్ టోపోల్ వంటి విమర్శకులు మరో విషయాన్ని లేవనెత్తారు. ప్రస్తుత ఏఐ మోడళ్లకు క్లిష్టమైన జీవశాస్త్ర ఆధారిత సమస్యలను అర్థం చేసుకుని పూర్తిస్థాయి నివారణలను కనుగొనే లోతైన అవగాహన ఇంకా లేదని, ఇప్పటివరకూ సంపూర్ణంగా ఏఐ రూపొందించిన ఏ ఔషధమూ మార్కెట్‌లోకి ఆమోదం పొందలేదని వారు గుర్తుచేస్తున్నారు. గతంలో కూడా 'కేన్సర్‌పై యుద్ధం)' పేరుతో చేసిన వాగ్దానాలు నెరవేరలేదని చరిత్ర చెబుతోంది. విజ్ఞాన శాస్త్రం ప్రస్తుతానికి అందించగల వాస్తవాలకు మించి ఇలాంటి అతిపెద్ద ప్రకటనలు చేయడం ప్రజలలో అవాస్తవికమైన అంచనాలను పెంచుతుందని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

'స్వచ్ఛ నగరం' (స్వచ్ఛ సిటీ)గా హైదరాబాద్ అవార్డును కైవసం చేసుకుంది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో హైదరాబాద్ అత్యుత్తమ పనితీరు కనబరిచి ఈ ఘనత సాధించింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో బుధవారం (నవంబర్ 11) ఘనంగా జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్ నగర ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌లు రాష్ట్రపతి నుంచి ఈ పురస్కారాన్ని



అందుకున్నారు. పట్టణ పారిశుద్ధ్య ప్రమాణాలు, నగర పరిసరాల పరిశుభ్రత, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) వంటి కీలక విభాగాల్లో హైదరాబాద్ చేపట్టిన వినూత్న చర్యలు, అమలు చేసిన విధానాలకు ఈ గుర్తింపు దక్కింది. నగరంలో చెత్త సేకరణ, ప్రాసెసింగ్, పారిశుద్ధ్య వ్యవస్థను ఆధునీకరించడంలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. హైదరాబాద్‌కు జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు రావడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు నగర పౌరులందరి సమష్టి కృషితోనే సాధ్యమైందని జీహెచ్ఎంసీ తమ అధికారిక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో కూడా నగరాన్ని మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ఈ పురస్కారం కొత్త ఉత్సాహాన్నిస్తుందని అధికారులు తెలిపారు.

అటవీ ప్రాంత ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

మాజీ ఎంపీ సోయం బాపూ రావు

వంద మంది ఆదివాసులతో కలిసి జిల్లా అటవీ శాఖఅధి కారికి వినతిపత్రం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి) అటవీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు సమ స్యించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలు, వి ద్యుత్, మంచి నీటి, రోడ్డు సదుపాయాలకోసం సిరికొం డ మండలంలోని అనేక గ్రా మాల్లో ఇప్పటికి నెట్వర్క్ లే క ఆపద సమయంలో అం బులెన్స్ కు ఫోన్ చెయ్యా లన్న నెట్వర్క్ వుల్లోని మట్టిని సైతం తి య్యనియ్యకుండా అటవీ అధికారులు అడ్డుకోవడం సమంజసం





ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరి ష్కరించాలని మాజీ ఎంపీ రాజ్గోన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూ రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా అటవీ ప్రాంతం లో ఆదివాసి గిరిజనుల పట్ల అటవీశాఖ అధికారులు అ డ్డు తగలడం పట్ల మరిన్ని సమస్యలు పేరకపోతున్నా యని పేర్కొన్నారు. ఈ మే రకు మంగళవారం సిరికొండ మండలంలో ని పలు ఆది వాసి గిరిజన గ్రామాలకు చెందిన ఆది వాసులతో కలి సి ఆదిలాబాద్ లో డిఎఫ్ఓ కు ఒక వినతి పత్రం అను మతులు ఇవ్వాలని సోయం బాపూరావు కోరారు. ఆది లాబాద్ జిల్లా సిరికొండ మం డలంలోని వాయిపేట్, సాత్ మోరి, లచ్చంపూర్, కోసు ప టేల్ గూడా తదితర ఆదివా సీ గ్రామాల్లో అనేక ఇబ్బందు లు ఉన్నయాని, గ్రామాల్లో క నీసం మౌలిక వసతులైన తాగు, సాగు నీరు అలాగే విద్యుత్, నెట్వర్క్ లేక స మస్య తీవ్రంగా ఉందని, ప్ర భుత్వం మంజూరు చేసిన ప్పటికీ అటవీ శాఖ అధి కా రులు అడ్డుకోవడంతో ఆది వాసులు తీవ్ర అవస్థలకు గు రవుతున్నారన్నారు. లేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గ్రా మాల్లో మంచినీటి కోసం బో ర్లు, బావులు తవ్వాలన్న అ టవీ శాఖ అధికారులు అడ్డు పడడంతో చెరువు నీరు తా గి అనేక రోగాల భారిన పడి మృత్యువాత పడుతున్నార ని, ఆదివాసులు తమ గోడు ను వెళ్లబోసుకు న్నారు. ప్ర భుత్వం 100 శాతం కొలం గూడల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ప్పటికీ ఫా రెస్ట్ అధికారులు అడ్డుకోవ డంతో తమకు సొంత ఇంటి కల నెరవేరడం లేదన్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఉన్న బా కాదని, ఇప్పటి కైనా ఆదివాసుల సమస్యల ను గుర్తించి తాగు నీరు, వి ద్యుత్, నెట్వర్క్ కోసం టవ ర్ నిర్మాణానికి అనుముతు లు ఇవ్వాలని విన్నవించా రు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మాధవ్ పటే ల్,మాజీ సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, మార్కెట్ డైరక్టర్ చావన్ ప్ర కాష్, లచ్చింపూర్ సర్పంచ్ కుంరం దీపక్, కుంటాగూడ సర్పంచ్ మీరబాయి యాద వ్ రావు, గుమ్మెన సర్పంచ్ కస్తూరి అర్జున్, రాజగోండ్ సేవ సమితి అధ్యక్షులు కుం రం యాదవ్ రావు, ఉప స ర్పంచ్ చిక్రమ్ పరమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యద ర్శి పోయాం భారీక్ రావు, జంగు, శివాజీ, ఆదివాసీ గ్రామాల ప్రజలు పాల్గొన్నా రు.

పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

నేరడిగొండ, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): మండలంలోని రాజులతండా గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం దూడలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



పశుసంవర్ధక శాఖ డాక్టర్ రాథోడ్ జీవన్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏలేటి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రతన్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువులతో పాటు దూడల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. దూడలకు నిర్ణీత సమయంలో క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించడం వల్ల అవి ఆరోగ్యంగా పెరిగి, త్వరగా ఎదుగుతాయని తెలిపారు. అంతేకాకుండా నట్టల నివారణతో దూడల్లో రోగనిరోధక శక్తి పెరిగి, వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని వివరించారు. పశువుల ఆరోగ్య సంరక్షణతో పాడి రైతులకు ఆర్థికంగా కూడా మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది కూన సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాసర ఐఐఐటీ విద్యార్థులకు నిరంతరం సురక్షిత తాగునీరు అందించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 11 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను



ఆదేశించారు. బుధవారం బాసర ఐఐఐటీ (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, క్యాంపస్‌లో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు ఎక్కడ కలుషితమవుతుందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటితో పాటు రోజువారీ అవసరా లకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారా నికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఆజాద్‌కు ఘన నివాళి

మందమర్రి, నవంబర్ 11(ప్రజాజ్యోతి): దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వాతంత్ర్యానంతరం భారత విద్యావ్యవస్థ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పలువురు కొనియాడారు. ఆయన జయంతి, జాతీయ



విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పుర స్కరించుకుని బుధవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో మనోవికాస పాఠశాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి ఆజాద్ అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. మహాత్మాగాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం, ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆజాద్ 1947 నుంచి 1958 వరకు సుమారు 11 ఏళ్ల పాటు విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా 1912లో 'అల్ హిలాల్' ఉర్దూ వారపత్రికను ప్రారంభించి తన రచనల ద్వారా ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించారు. దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం లభించింది. విద్య ద్వారానే వ్యక్తి వికాసంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందనే ఆజాద్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ముస్లిం మైనారిటీ నాయకులు ఎం.డి. యాకూబ్, ఎం.డి. షరీఫ్, ఇమామ్ సాబ్ ముజఫర్ హుస్సేన్, ఎం.డి. నిజాం, ఎం.డి. షుకూర్, ఎం.డి. జాఫర్, ఎం.డి. రహమత్ ఖాన్, ఎం.డి. ఇసాక్, ఎం.డి. కాజా, మనోవికాస పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆ జాద్ సేవలు చరస్మ ణీ యం

డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆ జాద్ 138వ జయంతి వేడు కలు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి) దేశానికి మౌలానా అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మ రణీయమని డిసీసీ అధ్యక్ష డు నరేష్ జాదవ్ అన్నారు.





ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధు డు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలా నా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుక ల ను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మౌలానా అబుల్ క లాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ జి ల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్ట ర్ నరేష్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొ జ్జు పటేల్, అదిలాబాద్ ని యోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ నియోజ కవర్గం ఇంచార్జ్ ఆడే గజేంద ర్, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సు జాత, మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ భార త స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆ జాద్, తనదైన చెరగని ము ద్ర వేశారని, మహాత్మా గాం ధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకు ల తో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్య ఉ ద్యమంలో పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించిన ప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం తన పోరాటాన్ని కొన సాగించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భా రతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేప ట్టి, దేశ విద్యారంగ అభివృ ద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ము ఖ్యంగా ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, 14 సంవత్సరాల లోపు పిల్ల లకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని, మహిళా వి ద్య, సాంకేతిక విద్య, ఉన్న త విద్యకు ప్రాధాన్యతకల్పిం చాలని ఆయన కృషి చేశా రని తెలిపారు. దేశంలో వి ద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలి చిపోతుందని అన్నారు. మ త సామరస్యం, జాతీయ స మైక్యత, లౌకికవాదం, భిన్న త్వంలో ఏకత్వం వంటి గొ ప్ప విలువలకు మౌలానా ఆ జాద్ ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉం దని డాక్టర్ నరేష్ జాదవ్ పే ర్కొన్నారు.భారతదేశ వి ద్యా, సాంస్కృతిక రంగాల కు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మది నమైన నవంబర్ 11వ తేదీ ని జాతీయ విద్యా దినోత్స వంగా జరుపుకోవడం ఆయ నకు దేశం అందిస్తున్న గౌర వమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవి తం, దేశభక్తి, విద్యారంగాని కి ఆయన చేసిన సేవలు ప్ర తి ఒక్కరికీ స్ఫూర్తిదాయ క మని, ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల ప్పుడూ కృషి చేస్తుందని డా క్టర్ నరేష్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, తెలంగాణ రాష్ట్ర ఎ స్సీ విభాగ వైస్ ప్రెసిడెంట్ దుర్గం శేఖర్, అదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, అదిలాబాద్ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్ష లు పరమేశ్వర్, రాష్ట్ర ఎస్టీ విభాగ ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ దేరా కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచా ర్జ్ గౌలి సంజీవ్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు దేవు తాడే మంగేష్, ఆదిలాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోతి రామ్, ఆదిలాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రె స్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నాహీ ద్, కలీం, శ్రీలేఖ ఆదివాసి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రట రీలు సెక్రటరీలు, కాంగ్రెస్ పా ర్టీ మైనారిటీ విభాగ నాయ కులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వార్డు ప్రెసిడెంట్లు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ముందుండాలి

మంచిర్యాలరూరల్ నవంబర్ 11(ప్రజాజ్యోతి) స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ విద్యాశాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



వేడుకలను బుధవారం మంచిర్యాల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ దేశ విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆజాద్ ఆకాంక్షించారని పేర్కొన్నారు.గతంలో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా మైనారిటీ గురుకులా లతో పాటు ఎస్సీ,ఎస్టీ,బీసీ గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టిందని తెలిపారు. ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్ర మంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల శంకర్, మహమ్మద్ తాజుద్దీన్, గంగులు,రఫీక్,షకీల్, మహేష్,సోమిడి మహేందర్,తొంటి ఉమాకాంత్,ఈసా రపు శ్రీనివాస్,గుమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసిబస్సులో నుంచి దూకి మహిళా దుర్మరణం

ఇచ్చోడ రూరల్, నవంబర్ 11,(ప్రజా జ్యోతి): నిర్మల్ నుంచి అదిలాబాద్ వెల్తున్న ఆర్టీసీ బస్సులో ప్ర యాణిస్తున్న ఆర్తి (30) బస్సులో నుంచి దూకి మృ తి చెందింది. ఆర్తి తన తల్లి తో బస్సులో ప్రయాణి స్తుం ది. ఈ క్రమంలో ఇచ్చోడ స మీపంలో గల జున్ని ఎక్స్ రో డ్ వద్ద బస్సు నుంచి దూ కింది. బస్సులో ఉన్న స్థాని కులు గమనించి వెంటనే అంబులెన్స్ కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులె న్స్ సిబ్బంది సకాలంలో చే రుకొని ఆమెని ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ కి సిపిఆర్ చేస్తూ తరలించామని ఈ ఎం టి రాకేష్, పైలెట్ నాగో రావు తెలిపారు. అనంతరం హాస్పిటల్ లో ఈసీజి కన్ఫ ర్మేషన్ తర్వాత ఆమె చని పోయినట్లు డాక్టర్లు నిర్ధారిం చారు. ఆమె మరణానికి గ ల కారణాలు తెలియాల్సి ఉంది.



మంత్రి శ్రీధర్ బాబు కి స్వాగతం పలికిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ ను



ప్రారంభించేందు కు ఆదిలాబాద్ కు వచ్చిన తెలంగాణ ఐటీ శాఖా మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మె ల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ఘన స్వాగతం పలికారు. బుధవారం స్థాని క ఎరోడ్రోమ్ హెలీప్యాడ్ వద్ద మంత్రి కి పుష్పగుచ్ఛమం దించి స్వాగతం పలికి శాలు వాతో సత్కరిం చారు.

కృష్ణపల్లిలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

బెజ్జూర్ 11 నవంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కృష్ణపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సాయి కుమార్ మాట్లాడుతూ గ్రామస్థులకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు ప్రాముఖ్యత, ఆర్థిక క్రమశిక్షణ, ప్రభుత్వ బ్యాంకు పథకాలపై అవగాహన కల్పించారు. బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులకు తెలియజేయవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఐకేపి సిబ్బంది.గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



కరువు కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యమే!

పాలమూరు రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం.. సాగునీటి కోసం బీఆర్ఎస్ మెరుపు ధర్నా

కేఎల్ఐ, జూరాల నుంచి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

శ్రీశైలంలో నీటి లభ్యత ఉన్నా పంపులు నడపడం లేదు: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబరు 11 (ప్రజాజ్యోతి): కేఎల్ఐ, జూరాల ప్రాజెక్టుల నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి పట్టణంలోని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డితో పాటు రైతులు ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ కేఎల్ఐ, పాలమూరు పంపులను నిర్వీరామంగా నడపకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కేఎల్ఐ కింద ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు వెంటనే నీరందించాలని, పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందలే



దన్నారు. జూరాల కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని, పాలమూరు పంపులను నడిపి ఏదుల, కర్వెన రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు. కర్ణాటక నుంచి నీటి విడుదలకు కోసం ఆందోళన చేయాల్సి వస్తోందని విమర్శించారు. కేఎల్ఐ పంపుల ప్రారంభం బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే సాధ్యమైందన్నారు. రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణంపై ప్రభుత్వం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులు సాగునీటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నీటి లభ్యత ఉన్నప్పటికీ సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులను ఆదుకోవాలంటే కేఎల్ఐ, జూరాల నుంచి తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం జలాలతో కొత్తకోట మండలంలోని రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. గతంలో కందూరు వాగుకు కృష్ణా జలాలను తీసుకొచ్చి రైతులకు ప్రయోజనం చేకూర్చామని గుర్తుచేశారు. ప్రస్తుతం సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేఎల్ఐ పంపులను నిరంతరం నడిపి పాలమూరు రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, నందిమల్ల అశోక్, వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, ప్రశాంత్, చెన్నకేశవ్‌రెడ్డి, కమలేశ్వరరావు, సత్యనారాయణ గౌడ్, చంద్రశేఖర్‌నాయక్, వీరసాగర్, తిలకేశ్వర్‌గౌడ్, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 13న వనపర్తిలో జాబ్‌మేళా



వనపర్తి, నవంబరు 11 (ప్రజాజ్యోతి): జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 13న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. పెబ్బేరు రోడ్డులోని భాగీరథ కాలనీలో ఉన్న ఏ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా కొనసాగుతుందని పేర్కొన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు కలిగి ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 7799073053 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మఖ్తల్ బ్రాంచ్ లో ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆవిర్భావ వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 11 (ప్రజా జ్యోతి): యూనియన్ బ్యాంక్ స్థాపించి 108 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మఖ్తల్ బ్రాంచ్లో మేనేజర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి యూనియన్ బ్యాంక్ 108వ





ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బ్యాంకు ఖాతాదారులు,రైతులు,మహిళలకు సిబ్బంది స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని పంచుకున్నారు. యూనియన్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళా సిబ్బంది బ్యాంకు ముందు కల్లాపి చల్లి సుందరమైన ముగ్గులు వేసి రంగురంగుల బెలూన్ల తోరణాలతో బ్యాంకును సర్వాంగ సుందరంగా అలంకరించి ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా మహిళలకు చేయూత రుణాలు, రైతులకు సకాలంలో పంట రుణాలు, అలాగే విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సేవలను ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బసవరాజ్,అకౌంటెంట్ ఆదికేశవులు,పాషా గోల్డ్ లోన్ సిబ్బంది మోనాచారి,మహిళా ఉద్యోగులు స్వాతి, స్నేహ సబ్ స్టాఫ్ అనిల్, నర్సింహ, బ్యాంక్ మిత్ర సిబ్బంది కార్తీక్, రాములుతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు మహిళలు ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడి ఇంట్లో పడమటి ఆంజనేయస్వామి విగ్రహం కొలువుదీరాలి

శ్రీ పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలకు ముందే స్వామి విగ్రహాలను భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలి

జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):





తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి పాలమూరు జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో కొలువైన అత్యంత పురాతనమైన, జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన ప్రసిద్ధ శ్రీ పడమటి ఆంజనేయ స్వామివారి పట్ల భక్తులకున్న భక్తి విశ్వాసాలను మరింతగా చాటుకునేందుకు స్వామివారి చిన్న, పెద్ద విగ్రహాలను తయారుచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ కలాల్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్వామివారి జ్ఞాపకార్థం బహుమతులుగా ఇవ్వడానికి, ఇళ్లలో పూజల కోసం ఫోటో ఫ్రేమ్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. వాటికి బదులుగా పడమటి ఆంజనేయ స్వామివారి అందమైన విగ్రహాలను వివిధ పరిమాణాల్లో తయారుచేస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ విగ్రహాల తయారీలో స్వర్ణకారులు, శిల్పులు, దాతలు, భక్తులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ అధికారులు కూడా అవసరమైన సహకారం అందించి, తక్కువ ఖర్చుతో ప్రతి భక్తుడు స్వామివారి విగ్రహాన్ని ఇంట్లో ప్రతిష్ఠించుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఈ ఏడాది జరిగే జాతర నాటికే విగ్రహాల తయారీ పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. పడమటి ఆంజనేయ స్వామివారి దివ్యరూపం ప్రతి ఇంట్లో కొలువుదీరి, ప్రతి భక్తుడిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని డాక్టర్ మణికంఠ గౌడ్ కలాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ఇది ప్రజా ప్రభుత్వం కాదు..? హామీలను విస్మరించే ప్రభుత్వం..!

సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య

క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా

నాగర్ కర్నూల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో) ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి, అమలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి పొదల రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్లు సిఐటియు నాయకులతో కలిసి క్యాంప్ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత ఆశ వర్కర్లను విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం కాదు సమస్యలను విస్మరించే ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పర్వతాలు, ఐద్వారాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



విద్యారంగ అభివృద్ధి,మైనారిటీల సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఆదర్శనీయం

అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

గద్వాల నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీణ్యం సంపాదించారని వివరించారు.హిందూ,ముస్లింల ఐక్యతను ప్రోత్సహి





ఆశయాలు,ఆదర్శాలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు పిలుపునిచ్చారు.బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి,జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడీఓసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,గొప్ప విద్యావేత్తగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.విద్య ద్వారానే వ్యక్తి వికాసం,సమాజ పురోగతి,దేశాభివృద్ధి సాధ్యమవుతాయని బలంగా విశ్వసించిన మహనీయుడని పేర్కొన్నారు.ఆజాద్ విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయన జయంతి అయిన నవంబర్ 11వ,తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ఆయనకు మరణానంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు.అరబిక్, ఇంగ్లీష్,ఉర్దూ,హిందీ,పర్షియన్,బెంగాలీ తదితర భాషల్లో స్తూ'అల్ బలాగ్'పత్రికను ప్రారంభించి జాతీయవాదిగా గుర్తింపు పొందారని తెలిపారు.ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం విశేషంగా పోరాడారని గుర్తుచేశారు.ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధి,ఐక్యత,సమానత్వం,సామాజిక అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ అక్బర్ పాషా,వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు,ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ప్రపంచస్థాయి గుర్తింపు

విద్యతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని విజయం సాధించాలి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, నవంబరు 11 (ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల ద్వారా ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం





వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, పట్టుదలతో వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం, పెంచిన మెస్ ఛార్జీలు, నాణ్యమైన బోధన, అవసరమైన పుస్తకాలు, దుస్తులు అందిస్తూ విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, సర్పంచ్ సాలమ్మ బాలునాయక్, గ్రామ నాయకులు రఘుపతిరావు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ నూతన వాల్మీకి ఆలయ నిర్మాణానికి 1,00,116/- రూపాయలను విరాళం అందజేసిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

ఆలంపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి డివిజన ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో



నూతనంగా నిర్మించనున్న వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి 1,00,116/- (ఒక లక్ష) రూపాయల విరాళాన్ని స్వయంగా వెళ్ళి,కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి, గంగాధర్,జయరాముడు, వీరేష్, రాము, నరసింహులు, మోహన్, మహేష్,వాల్మీకి కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ మధుమోహన్ హెచ్చరిక

గద్వాల నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ బియ్యం వ్యాపారులు,రైస్ మిల్లర్లను ఆదేశించారు.బియ్యం అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం ఐడీఓసీలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో బియ్యం వ్యాపారులు,రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బియ్యం అక్రమ నిల్వలు,బ్లాక్ మార్కెటింగ్,కృత్రిమ కొరత సృష్టించి ఉద్దేశపూర్వ





కంగా ధరలు పెంచే కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం బీపీటీ,కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్,తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ.74,హెచ్ఎంటీ,జెఐఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ.79 చొప్పున మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు.రైస్ మిల్లులు,గోదాములు, హోల్‌సేల్,రిటైల్ విక్రయ కేంద్రాల్లో పౌరసరఫరాలు, రెవెన్యూ,పోలీసు శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అధిక లాభాల కోసం వ్యాపారులు కుమ్మక్కై బియ్యం సరఫరాను నిలిపివేయడం,ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం,తప్పుడు బిల్లులు,రికార్డులతో అక్రమ వ్యాపారాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చట్టపరమైన నిబంధనలు,తగిన ఆధారాలు ఉన్న సందర్భాల్లో పీడీ చట్టం కింద నిర్బంధ చర్యల కోసం సంబంధిత సమర్థ అధికారికి ప్రతిపాదనలు పంపిస్తామని స్పష్టం చేశారు.బియ్యం వ్యాపారులు కొనుగోళ్లు, అమ్మకాలు,నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు బియ్యం కొరతపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అవసరానికి మించి బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, రైస్ మిల్లర్లు,బియ్యం వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను సందర్శించిన కలెక్టర్

ఓటింగ్ యంత్రాల భద్రత అత్యంత కీలకం

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్: నవంబర్ 11 (ప్రజా జ్యోతి): నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎన్నిల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం),ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) యంత్రాల భద్రత,ని ర్వహణ పై ఈవీఎం,వీవీ ప్యాట్ యంత్రాల భద్రప రిచే గోదాంను,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాంలో భద్రపరిచిన ఈవీఎం,వీవీప్యాట్ యంత్రాల వివరాలను పరిశీలించి యంత్రాల నిల్వ కు సంబంధించిన రికార్డులు,నిర్వహణ పుస్తకాలు, ఇతర ముఖ్యమైన దస్త్రాలను తనిఖీ చేసి సంబం ధిత వివరాలను అధికారులను అనడిగి తెలుసు కుని గోదాంలో యంత్రాల భద్రతకు తీసుకుంటున్న చర్యలు,రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలిం చారు.ఎన్నికల ప్రక్రియలో ఈ.వీ.ఎంలు,వీవీప్యాట్ యంత్రాలు అత్యంత కీలకమైనవని, వాటి భద్రత, నిర్వహణ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం నిర్వహణ,యంత్రాల భద్రపరిచే విధానం,సంబం ధిత రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం చా లా ముఖ్యమని పేర్కొన్నారు.తనిఖీలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధులు ఎం.డి.హుస్సే న్,బాలకృష్ణ,ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి రవికుమార్,డీ.టీ కల్పనతో సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది హాజరయ్యారు.



విద్యార్థులు లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలి

- విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు.. పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి

- జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎంఈఓ భిక్షపతి సూచన

పర్వతగిరి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

విద్య అనేది కేవలం మార్కులు, సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభ్యున్నతికి పునాది కావాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. భారత తొలి విద్యాశాఖ మంత్రి



మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 11న నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విద్యను హక్కుగా భావించి, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, నూతన ఆలోచనా విధానం పెంపొందించుకోవాలని, పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని పేర్కొన్నారు. రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రతిరోజూ చదువుకు నిర్దిష్ట సమయం కేటాయించుకోవడం, పాఠ్యాంశాలను పునశ్చరణ చేయడం, గత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కేవలం బట్టీ పట్టకుండా విషయాన్ని అర్థం చేసుకొని చదవాలని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. చదువుకునే సమయంలో సెల్‌ఫోన్లు, టీవీలు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ ఏకాగ్రతతో చదవాలని, తగిన నిద్ర, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మార్కులే ప్రతిభకు కొలమానం కాదని, జ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఇతరులతో పోల్చకుండా ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్య ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే ఆయుధం. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు. నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి భిక్షపతి ఆకాంక్షించారు.

మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

పర్వతగిరి,నవంబర్ 11(ప్రజాజ్యోతి) :

మండలంలోని చౌటపల్లి గ్రామంలో నూతన మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాలకు



శాశ్వత వసతి కల్పించడంతో పాటు, మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించడానికి ఈ భవనం ఎంతగానో దోహదపడనుంది. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో భవన నిర్మాణం చేపట్టడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఏపీవో, ఈసీ, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంను కలిసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ఛైర్మన్ బుర్రా వెంకటేశంను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం



మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ వద్ద టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 11):

గత సెప్టెంబర్ 9 న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ క్రీడా పోటీలలో మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దానవేన విగ్నేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి డి గుండెల్లి రాజయ్య తెలిపారు.ఈనెల 12, 13,14, తేదీలలో వికారాబాద్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విఘ్నేష్ ను పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు, సురేందర్,అనిల్ కుమార్, ఏ.వి. ఎల్. కళ్యాణి, కుమారస్వామి, ఎం. రాజు, ప్రవీణ్,పద్మ,లలిత, విజయ భాస్కర్, శ్రీకళ, విద్యార్థులు అభినందించారు.



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి: సీపీ ఎన్. శ్వేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కాకతీయ వైద్య కళాశాల వార్షికోత్సవాలు 'ఉత్కర్ష్-2026'లో భాగంగా నవంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం నశా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించేందుకు



విద్యార్థులు హెల్త్ రన్, హెల్త్ వాక్ నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు కాకతీయ వైద్య కళాశాల నుంచి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు సాగిన ఈ కార్యక్రమాన్ని సీపీ ఎన్. శ్వేత ప్రారంభించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థుల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక సందేశం అన్ని వర్గాలకు చేరడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ



చేయించారు.సీపీఓ జంక్షన్ వద్ద విద్యార్థులు నాటకాలు, నృత్య ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో సుమారు 600 మంది విద్యార్థులు 'నే నో టు డ్రగ్స్' నినాదంతో మానవహారం ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ సంకల్పాన్ని చాటారు.కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, ఇన్‌చార్జి ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్లు మచ్చ శివకుమార్, కర్ణాకర్, డ్రగ్ కంట్రోల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. మోహన్‌దాస్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, కోఆర్డినేటర్లు షణ్ముఖ్, వసంత్, వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఆజాద్ ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి



అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేశ ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మతసామరస్యం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను సమాజంలో బలోపేతం చేయడంలో ఆజాద్ ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, దేశానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మైనారిటీ సెల్ చైర్మన్ బాబాభాయ్, నాయకులు ఇస్మాయిల్, అజీజ్ ఉల్లా, అబూబకర్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ సమగ్ర అభివృద్ధి

ప్రపంచ స్థాయిలో తెలంగాణ విద్యార్థులు ఎదగాలి.. అదే ప్రభుత్వ లక్ష్యం

రూ.10 కోట్లతో కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు శంకుస్థాపన

27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం అమలు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబరు 11, (ప్రజా జ్యోతి):

విద్య ద్వారానే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కాజీపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత



పాఠశాల ప్రాంగణంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి పరిస్థితులపై నిర్వహించిన సమగ్ర సర్వేలో సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని వెల్లడైందన్నారు. ఈ నేపథ్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుమతులు మంజూరు చేశామని, ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా ప్రత్యేక విధానం రూపొందించామన్నారు. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య, ఆధునిక సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి శాసనసభ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్య అందించే ఈ పాఠశాలల్లో డిజిటల్ బోధన, ఆధునిక తరగతి గదులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు, బూట్లు, టైలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు ఉచితంగా అందిస్తామని చెప్పారు.

27 లక్షల మందికి అల్పాహారం:

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం ప్రారంభించామని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ



పబ్లిక్ స్కూళ్లలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేస్తూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. వారానికి ఆరు రోజులు పౌష్టికాహారం, ప్రత్యామ్నాయ రోజుల్లో పాలు, రాగిజావ అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. పాఠశాల ముగిసిన తర్వాత ప్రభుత్వ రవాణా సదుపాయంతో విద్యార్థులను ఇళ్లకు చేరుస్తామన్నారు. విద్యార్థులు పగటిపూట అత్యుత్తమ విద్యా సదుపాయాలు పొందుతూ, రాత్రివేళ కుటుంబ సభ్యులతో గడిపేలా ఈ విధానాన్ని రూపొందించామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, నాయకులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్మన్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ వరుణ్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ శ్వేత, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి

పర్వతగిరి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

మండలంలోని గడ్డపార తండాకు చెందిన భూక్యా భీమా వినోద్ కుమార్రె చామంతి, రాజ్‌కుమార్‌ల వివాహ వేడుక ఆశాలపల్లిలోని కూచన ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ



దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన దంపతుల జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండాలని, అన్యోన్యంగా జీవిస్తూ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సిలువేరు శ్రీనివాస్, చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, ముడెత్తుల తండా సర్పంచ్ లకుపతి, తూర్పు తండా మాజీ సర్పంచ్ బానోత్ రవి, గుగులోత్ తండా మాజీ సర్పంచ్ భూక్యా మోతీలాల్, గడ్డపార తండా మాజీ ఎంపీటీసీ భూక్యా భాస్కర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా.. బీజేపీలోకి లింగమడుగుపల్లి ఉపసర్పంచ్

ఆత్మకూరు, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):

ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామ ఉపసర్పంచ్ సుకినె మంచుకి విజయ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి సమక్షంలో పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్



పగడాల కాళీ ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణు ఆధ్వర్యంలో విజయ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు, నాయకుల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందని, అందుకే పలువురు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని అన్నారు. ఈ చేరిక అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. విజయ్ బీజేపీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా నాయకులు మామునూరు శ్రీనివాస్, వజ్ర రవికుమార్, ముద్దెర గోపాల్, ఊగ సాయికృష్ణ, లకిడే నాగరాజు, మాదిరెడ్డి సురేందర్, బలభద్ర, దినేష్, సుకిన నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి నవంబరు 11 ప్రజా జ్యోతి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ కి



చెందిన పలువురు ధరవత్ లచ్చమ్మ , గుజా రామ్ చంద్రు , చెట్ల పల్లి సోముమల్లమ్మ ఇటీవల వివిధ కారణాలతో మరణించగా, బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గఇంఛార్జీ ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోతులను కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి

కౌన్సిలర్ పాల్తీయ వెంకటేష్ డిమాండ్

భువనగిరి,నవంబర్ 11(ప్రజాజ్యోతి) :

కోతులు కుక్కలను పట్టుకొని ప్రజల ప్రాణాలను రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కు మూడో,వార్డు కౌన్సిలర్ పాల్తీయ వెంకటేష్ కో ఆప్షన్ మెంబర్ మరియు వార్డు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ,వార్డు రాయగిరి పరిధిలో గత కొంత కాలంగా కోతులు,మరియు వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయి,కోతులు గుంపులుగా ఇళ్ళలోకి, వీధుల్లోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని చిన్న పిల్లల చేతిలోని ఆహార పదార్థాలను లాక్కోవడం ఇళ్ళలోకి దూరి వస్తువు లను,పాడు చేయడం వృద్ధులపై,పిల్లలపై దాడి చేయడం వంటి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపడానికి కూడా తల్లిదండ్రులు భయపడుతున్నారని తెలిపారు.అదే విధంగా వీధి కుక్కలు,కూడా విపరీతంగా పెరిగిపోయి,స్కూలుకు వెళ్ళే పిల్లలను,ద్వి చక్ర వాహనదారులను వెంబడించి కరవడం, గాయపరచడం జరుగు తున్నదని,రాత్రి వేళల్లో కుక్కల అరుపులతో ప్రజలు నిద్ర లేకుండా ఇబ్బంది పడుతున్నారు.కుక్క కాటు వలన రేబిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని కావున,వెంటనే స్పందించి అటవీ శాఖ వారి సహకారంతో కోతులను పట్టుకొని వేరే ప్రాంతానికి తరలించాలని మరియు వీధి కుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ /వ్యాక్సినేషన్ చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకొని,3వ వార్డు రాయగిరి ప్రజలకు భద్రత కల్పించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం లొ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ మహ్మద్ ఫసియెద్దిన్ మరియు బొజ్జ నవీన్,గోగికారి రామెజీ సన్ని తదితరులు పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్యాయిపల్లి స్టేజీ వద్ద ఉన్న ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తన గన్‌మెన్ గట్టి గొర్ల కిరణ్, లక్షి దంపతుల కుమార్తె సౌజన్య, కుమారుడు గౌతమ్‌ల పట్టు వస్త్రాలంకరణ వేడుకలో తన సతీమణితో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు కుటుంబ సభ్యుల రాకతో సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

నైపుణ్యమే ఉపాధికి బాట

పారిశ్రామిక పర్యటనతో విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన

గరిడేపల్లి,నవంబర్ 11(ప్రజా జ్యోతి):

చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉపా ధి అవకాశాలను సులభంగా అందిపు చ్చుకోవచ్చని శ్రీ స్వామి రామానంద తీర్థ రూరల్



ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ వసంత అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎంశ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు విద్యాభ్యాసంలో భాగంగా భూదాన్ పోచంపల్లిలోని శ్రీ స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఆర్‌టిఆర్ఐ)ను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వృత్తి విద్య ప్రాధాన్యత, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభి వృద్ధికి అందుబాటులో ఉన్న శిక్షణా విధానాలపై అవగాహన కల్పించారు.వృత్తి విద్యలో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంస్థ తరఫున సహకరి స్తామని ప్రొఫెసర్ వసంత వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు.వృత్తి విద్యతో స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు.ఇలాంటి పారిశ్రామిక పర్యటనలు విద్యా ర్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్,వీరభద్రం, విష్ణువర్ధన్,డాక్టర్ కందుల శివ కృష్ణ,చిన్న బాలయ్య,మల్లికార్జు న్ రెడ్డి,వృత్తి విద్యా అధ్యాపకు లు శ్రీనివాస్,రాజేష్,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏఈఓ లింగయ్య తనిఖీలు.. రైతులకు పలు సూచనలు

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ మండలం పాలెం క్లస్టర్ పరిధిలోని నోముల, టేకులగూడెం ఎక్స్‌రోడ్ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



నోముల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లింగయ్య సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం (మాయిశ్చర్), నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. నిబంధనల ప్రకారం తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని అదే రోజు లోడింగ్ చేసి తరలించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి ఉందని, రైతులు కొనుగోలు కేంద్రం నుంచి వెళ్లే ముందు తమ ధాన్యంపై తప్పనిసరిగా పట్టాలు కప్పుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా ఫోన్ చేసి తెలియజేయాలని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఏఈఓ లింగయ్య భరోసా ఇచ్చారు. రైతుల ధాన్యం వర్షానికి తడవకుండా, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్ర నిర్వాహకులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

నేనున్న.... తుంగతుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా!

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత: ఎమ్మెల్యే మందుల సామేలు

నిమ్స్ స్థాయి వైద్య పరికరాలు తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలోనూ ఉండాలి

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి.. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి

ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్‌పై చర్యలు తప్పవు

తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రిని పరిశీలించి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



చేసి చూపిస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను బుధవారం పరిశీలించి,వైద్యాధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రతిరోజూ ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు? వారికి ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు? వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నారా? ఆసుపత్రిలో ఎంతమంది సిబ్బంది పనిచేస్తు న్నారు? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశానికి సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

నిమ్స్ స్థాయి వైద్య సదుపాయాలు తుంగతుర్తిలోనూ ఉండాలి:

వ్యక్తికి ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యులను ప్రజలు దేవుళ్లతో పోలుస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఆధునిక సదుపాయాలు తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలోనూ ఉండేలా చర్యలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. వంద పడకల ఆసుపత్రిని అన్ని విభాగాలతో కూడిన పరిపూర్ణమైన ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యుల నివాస సమస్యను పరిష్కరించేందుకు డాక్టర్స్ క్వార్టర్స్ నిర్మాణానికి కూడా కృషి చేస్తానన్నారు.





ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యతే ముఖ్యం:

పంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్మాణంలో ఎక్కడైనా నాణ్యత లోపాలు కనిపిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న ఆసుపత్రి భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడేలా పటిష్టంగా నిర్మించాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు.

విద్యా రంగంలోనూ అభివృద్ధి పనులు:

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజక వర్గంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని సామేలు తెలిపారు. తిరుమ లగిరిలో జూనియర్ కళాశాలను తీసుకురావ డంతో పాటు, తొండ గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం జరుగుతోందని వివరించారు. అడ్డగూడూరులో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మద్దిరాల, నూతనకల్ మండలాల మధ్యలో మరో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వైద్య, విద్యా రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రతి పేద విద్యార్థికి మెరుగైన విద్య, ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వెలుగు పల్లి లోని దుర్గమ్మ చెరువు వద్ద పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న గోదాం నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ నిర్మల్ కుమార్, తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కొండ రాజు, పొన్నాల సృజన్ కుమార్, మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు,వివిధ మండలాల అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు,నాయ కులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యా లయం లొ మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు

భువనగిరి,నవంబర్ 11(ప్రజాజ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లొ మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్,కలాం ఆజాద్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్) స్థాపన, మరియు జర్నల్స్ పత్రికలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్- హిలాల్' (1912),అల్-బలాగ్' పత్రికలను నిర్వహిం చారని ప్రముఖ



జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసం దర్భంగా,మౌలానా చిత్రపటానికి పూల మాల వేసి మైనారిటీ లు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మైనారిటీ నాయకులు మాట్లాడుతు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయో ధుడు,ఇస్లామిక్ వేదాంతవేత్త.జననం: నవంబరు 11,1888 (మక్కాలో)జన్మించారని మరణం,ఫిబ్రవరి 22,1958 లొ జరిగిందని అన్నారు. అదే విధంగా విద్యా శాఖ మంత్రిగా: 1947 నుండి 1958 వరకు,11 సంవత్సరాలు సేవలందిం చారని గుర్తు చేసారు. ప్రధాన,సంస్కరణలు,1951లో తొలి ఐఐటీ (ఖరగ్పూర్) ఏర్పాటు1953లో విశ్వ విద్యాలయ నిధుల సంఘం (యూజీసీ) ఏర్పాటు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐ సి టి ఈ), మరియు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ రచనలు 'ఇండియా విన్స్ ఫ్రీడమ్', గుబార్-ఎ-ఖాతిర్'. పురస్కారాలు: 1992లో మరణానంతరం భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్గ దర్శకం లొ యువత నడవాలని ఆయన ఆశయాల సాధన కు కృషి చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమం లొ హెల్త్ ఎంప్లాయిస్ పబ్లిక్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు జమాల్ షరీఫ్ ఫారోఖి,టీపీసీసి స్పోక్స్ పర్సన్ ఎండీ అతహర్,రిటైర్డ్ ఉద్యోగి గౌరీ మైనారిటీ,జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్, మైనారిటీ ఉద్యోగులు ఎండీ సాజిద్ ఎండీ ముజఫ్ఫర్ ఎండీ యాసీన్ ఎండీ అంజద్,ఎండీ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించిన దాత కుటుంబానికి ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు

అన్నప్రసాద వితరణకు రూ.12.12 లక్షల విలువైన సామగ్రి విరాళం

దేవరకొండ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప మాలధారణ ప్రారంభ మహోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర శాసనమం





డలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయంలో అన్నప్రసాద వితరణకు అవసరమైన స్టీల్ టేబుళ్లు, బెంచీలు, ప్రసాదం వడ్డించే స్టీల్ ట్రాలీలను రూ.12,12,111 విలువతో విరాళంగా అందించిన కీర్తిశేషులు గార్లపాటి వాచస్పతి జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు గార్లపాటి ఎల్లయ్య, అరుణకుమారి దంపతులను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సేవ కోసం ఇంతటి విలువైన సామగ్రిని అందించడం అభినందనీయ మని, దాతల సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మాలధారణ ప్రారంభ మహోత్సవంతో ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మ రణతో భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకా ర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, లోకసాని శ్రీధర్ రెడ్డి, వడ్త్యా దేవేందర్ నాయక్, నక్క వెంకటేష్, శిరందాసు కృష్ణయ్య, వాంకుసావత్ బిక్కు నాయక్, కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల నాగభూషణం, గడ్డం వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

ఆలేరు నవంబర్ 11(ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలోని వంటగది భోజనశాల మరుగుదొడ్లు విద్యార్థినీల వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న



భోజనం వసతి సౌకర్యాలు పారిశుధ్య నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలతో మాట్లాడి విద్యాబోధన పాఠశాలలో కల్పిస్తూ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదవాలని గుర్తు చేశారు. ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవా లన్నారు. సబ్జెక్టులో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి మళ్లీ చెప్పించుకోవాలన్నారు. కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. అనంతరం ఉన్నత విద్యతో పాటు ఐటిఐ పాలిటెక్నిక్ తదితర సాంకేతిక విద్య కోర్సులు వివిధ పోటీ పరీక్షలు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ కవిత, ఎమ్మార్వో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

మాండ్రలో ఘనంగా హనుమాన్ మాలాధారణ

నార్కట్ పల్లి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): నార్కట్ పల్లి మండల పరిధిలోని మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామిశ్రీ హనుమాన్ స్వాములు మాలాధారణ కార్యక్రమం అర్చకులు గురుస్వామి బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా



గణపతి పూజ శ్రీ ఆంజనేయ స్వామి సిందూర లేపనం శ్రీ ఆంజనేయ స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలనులకు పంచామృత అభిషేకం ఆకుపూజ పుష్ప అలంకరణ అనంతరం అయ్యప్ప స్వామి శ్రీ ఆంజనేయ స్వాముల మాలాధరణ కార్య క్రమం నిర్వహించారు ఈ కార్యమలో గురు స్వాములు గురుజ రాములు స్వామి, గురిజవీర స్వామి, సింగపంగ రామలింగయ్య,అలుదాసు రాజు,శివ, నూనే పరమేష్,మల్లె బోయిన అయిలయ్య, జేరిపోతులస్వామి, దొండ మహేష్,శివ,గుండె దుర్గయ్య,చిట్యాల నుండి సైదులు బృందం నార్కట్ పల్లి చిట్యాల రామన్నపేట మండలం నుండి స్వాములు మండల దీక్ష మాలాధరణ వెయ్యడం జరిగింది.

గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

• పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 11

ఇందల్వాయి: మండలంలోని తిరుమన్‌పల్లి గ్రామపంచాయతీలో ఈరోజు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో గ్రామసభలో చేసిన తీర్మానాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చర్చించారు. వివి జి





రామ్ జీ పథకం ద్వారా తిరుమన్‌పల్లి గ్రామానికి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.75 లక్షలు మంజూరు చేయించినందుకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి గ్రామ సర్పంచ్, మండల అధ్యక్షుడు చింతల కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు గతంలో తీర్మానించిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేయాలని కోరారు.రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకున్న ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను వార్డు సభ్యులు పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో తాగునీటి కొరత లేకుండా ప్రతి ఇంటికీ మంచినీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. బొట్టు బొట్టు ఒడిసి పట్టండి అనే నినాదంతో ప్రతి ఇంటి వద్ద ఉన్న నల్లాలను సరిచేసుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఏ వీధిలో వీధిదీపాలు పనిచేయకపోయినా, లైట్లు లేకపోయినా సంబంధిత వార్డు సభ్యులు బాధ్యత తీసుకొని సమస్యను పరిష్కరించాలని అన్నారు. అలాగే గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేయడంతో పాటు, గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సర్పంచ్ చింతల కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పంచాయతీ సెక్రెటరీ కారోబార్ తదితరులు పాల్గొన్నారు

నేడు ఇందల్వాయిలో బీజేపీ కార్యకర్తల సమావేశం

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 11

ఇందల్వాయి: మండల కేంద్రంలో రేపు మధ్యాహ్నం 3 గంటలకు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి సమావేశాల నిర్వహణతో పాటు మండలంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇందల్వాయి మండలానికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ రేపు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ కోరారు.

ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా

సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 11 : బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు శ్రీనివాస్ చారి సందర్శించారు సందర్శించారు.పాఠశాలలో గల ల్యాబ్ లను తరగతి గదులను, విద్యార్థినుల వసతి గృహాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు మంజూరైన యంగ్ ఇండియా ఎక్సలెన్స్ ఐఐటీ, జేఈఈ, నీట్





తరగతులను ఆయన ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబెట్టారు. విద్యార్థులు లక్ష్య నిర్దేశాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి విద్యార్థులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు పదవ తరగతిలో మరియు ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు తీసుకురావాలని అందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే అభ్యాస దీపికలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల కోసం వాటర్ ట్యాంకును అడిషనల్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు

బ్యాంక్ అవగాహన సదస్సు



బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 11: ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ సి ఈ సి విద్యార్థులు బాల్కొండలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ను సందర్శించడం జరిగినది. బ్యాంకు మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకు పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. బ్యాంకు లోన్స్ పర్సనల్ లోన్స్ ఓవర్ డ్రాఫ్ట్ డెబిట్ క్రెడిట్ సైబర్ క్రైమ్ వంటి విషయాల పైన విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు మురళి, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

• జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు

• మహమ్మద్ అలీ షబ్బీర్ – ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కామారెడ్డి టోన్ నవంబర్ 11 (ప్రజాజ్యోతి) భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమానికి విశేష కృషి చేసిన మహనీయుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సలహాదారులు, మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, వివిధ కార్పొరేషన్లు, బోర్డుల చైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్య





ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని చాటిచెప్పిన ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా విద్యా అవకాశాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారు. విద్య, సామాజిక సమానత్వం, మైనారిటీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, మాజీ మంత్రి దానం నాగేందర్, టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబానీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి. షఫీవుల్లాతో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

• గుమ్మడిదల, జిన్నారం 11 సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కోత

గుమ్మడిదల/జిన్నారం (ప్రజాజ్యోతి)

విద్యుత్ లైన్ లు సబ్‌స్టేషన్ ల నిర్వహణ పనుల కారణంగా నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. 132/33 కేవీ సబ్‌స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుమ్మడిదల ఏడి దుర్గాప్రసాద్ తెలిపారు. గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, కనుకుంట, నల్లవల్లి, దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, సోలక్‌పల్లి, శివనగర్, గడ్డపోతారం-1, గడ్డపోతారం-2, విశాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కాలనీలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వారు తెలిపారు. విద్యుత్ వ్యవస్థలో



మరమ్మతులు, నిర్వహణ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ కోతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతుల పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించనున్నట్లు వెల్లడించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం... మైనారిటీల సంక్షేమ దినోత్సవం...

జహీరాబాద్, నవంబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)

కోహీర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ పాఠశాలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోహీర్ మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారికి ముఖ్యఅతిథి, ఉపాధ్యా యులు విద్యార్థులు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనికుడు మరియు మహోన్నత నాయకుడని కొని యాడారు. భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మౌలానా ఆజాద్ గారు ఎన్నో త్యాగాలు చేశారని, బ్రిటిష్ పాలనను తీవ్రంగా వ్యతిరే కిస్తూ తన





శక్తివంతమైన రచనలు, ప్రసంగాల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ పలుమార్లు జైలు శిక్షను కూడా అనుభవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో, శాస్త్ర సాంకేతిక విద్యను ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆధునిక భారత దేశంలో ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు, విద్యారంగ అభివృద్ధికి ఆయన దూరదృష్టి పునాదిగా నిలిచిందని వివరించారు. విద్య అనేది ప్రతి ఒక్కరి జన్మహక్కు అని, విద్య లేనిదే జాతీయ అభివృద్ధి సాధ్యం కాదని మౌలానా ఆజాద్ గారు బలంగా విశ్వసించా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్, ఉపాధ్యా యులు రాంచందర్, భీంవంశీ, వెంకటేష్ గౌడ్, అశ్విని,మైకాల శ్రీనివాస్, షేక్ ఆరిఫ్, బద్రుద్దీన్, ఆనంద్, చంద్రశేఖర్, లలిత, విజయలక్ష్మి, ఆనంద్, భార్గవి, హిందీ కవిత, సమీనా తదితరులు పాల్గొని మౌలానా ఆజాద్ గారి దేశానికి చేసిన సేవలను, విద్యారంగానికి అందించిన అమూల్యమైన కృషిని స్మరించుకున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

• మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోండి – మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్



సిద్దిపేట అర్బన్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):- రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పి ఎ సి ఎస్ చైర్మన్ దుర్గారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తాము పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమిట్టపల్లి గ్రామ పంచాయత్ సెక్రటరీ కుమారస్వామి ఉపసర్పంచ్ వాణి కిషన్,వార్డ్ మెంబర్లు అంకుశావళి ,జేపీ యాదవ్ , మాజీ కౌన్సిలర్ వంగ తిరుమల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కనకయ్య ,ఐలయ్యయాదవ్,దారం ప్రవీణ్ రెడ్డి,నరేష్,పీఏసీఎస్ డైరెక్టర్స్,రైతులు,హమాలీ సంఘాల నాయకులు,పాండవపూరం గ్రామ సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై రహస్య సర్వే

• కొండాపూర్‌లో అసలు నడుస్తున్నదెవరి రాజ్యం?

• అధికారులదా పెత్తనం..? అధికార పార్టీ నేతదా శాసనం..?

• రైతులకు పరిహారం పూర్తిగా అందకముందే ప్రైవేట్ సర్వేలు..

• గ్రామ ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే రహస్య వ్యవహారం..

• అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలు, రైతులు..

కొండాపూర్ ప్రజా జ్యోతి: కొండాపూర్ మండలంలో అసైన్డ్ భూముల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ భూముల సేకరణ నుంచి సర్వేల వరకు అధికారుల పాత్ర ఏమిటి? రాజకీయ నాయకుల జోక్యం ఎంతవరకు ఉంది? అసలు మండలాన్ని నడిపిస్తున్నది అధికారులా? లేక అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మండలంలోని వివిధ శాఖల వ్యవహారాల్లో సదరు నాయకుడి జోక్యం కొనసాగుతోందని, సంబంధం లేని వ్యవహారాల్లోనూ పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్ 92లోని అసైన్డ్ భూములను టీజీఐఐసీ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం సేకరించింది. అయితే భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పూర్తిస్థాయిలో అందిందా? రైతుల ఖాతాల్లో పూర్తి నగదు జమ అయిందా? భూములకు సంబంధించిన పట్టా, పరిహార డ్రువపత్రాలు రైతులకు అందించారా? అనే అంశాలపై ఇప్పటికీ స్పష్టత రావాల్సి ఉంది. రైతులకు పూర్తి న్యాయం జరగకముందే బుధవారం రోజు మధ్యాహ్నం భూముల వద్ద సర్వేలు నిర్వహించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ అధికారుల సహకారంతో సంయుక్త సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రైవేట్ వ్యక్తులతో రహస్యంగా సర్వే చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? చుట్టుపక్కల ఉన్న పట్టా రైతులకు, అసైన్డ్ భూముల రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా, గ్రామ ప్రజాప్రతినిధులకు సైతం తెలియజేయకుండా సర్వే నిర్వహించడం వెనుక అంతర్యమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల సేకరణ, పరిశ్రమల ఏర్పాటు వంటి కీలకమైన వ్యవహారాల్లో పారదర్శకత పాటించాల్సిన అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది. అసలు ఈ ప్రైవేట్ సర్వేకు అనుమతి ఎవరిచ్చారు? ఏ అధికారి ఆదేశాలతో సర్వే చేపట్టారు? సర్వే నిర్వహించిన వారి వద్ద అధికారిక పత్రాలు ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ఈ క్రమంలో ప్రైవేట్ సర్వే నిర్వహణపై అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులతో పాటు రైతులు సర్వేను అడ్డుకున్నారు. రైతులకు పూర్తి పరిహారం అందించకుండా, సంబంధిత భూముల వివరాలను బహిర్గతం చేయకుండా సర్వేలు ఎలా నిర్వహిస్తారని వారు నిలదీశారు.

అధికారులదా పెత్తనం..? అధికార పార్టీ నేతదా శాసనం..?

అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు మండలంలోని వివిధ శాఖల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత గ్రామానికి, భూములకు ప్రత్యక్ష సంబంధం లేకపోయినా అసైన్డ్ భూముల వ్యవహారంలోనూ



ఆయన పెత్తనం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నారా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా? అన్న చర్చ మండలంలో జోరుగా సాగుతోంది.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి మునిదేవునిపల్లి సర్వే నంబర్ 92లో నిర్వహించిన ప్రైవేట్ సర్వేపై విచారణ చేపట్టాలని రైతులు కోరుతున్నారు. సర్వేకు సంబంధించిన అనుమతులు, అధికారిక ఆదేశాలు, భూసేకరణ రికార్డులు, రైతులకు చెల్లించిన పరిహారం వివరాలను బహిర్గతం చేయాలి. రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ జోక్యానికి తావులేకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల భూముల వ్యవహారంలో రహస్యాలెందుకు? అధికారుల మౌనం వెనుక అంతర్యమేంటి? కొండాపూర్ మండలంలో అధికారులదే పెత్తనమా? లేక రాజకీయ నాయకుడిదే శాసనమా? ఈ ప్రశ్నలకు జిల్లా ఉన్నతాధికారులు సమాధానం చెబుతారా? వేచి చూడాల్సిందే!

మెదక్ పట్టణంలో స్వర్గీయ
అబ్దుల్ కలాం ఆజాద్138వ జయంతి వేడుకలు



నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : స్వాతంత్ర సంగ్రామంలో పోరాడిన వ్యక్తి, సంఘ సంస్కర్త, ఉన్నత విద్యావేత్త, స్వతంత్రానంతరం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి విద్యా వ్యవస్థలో కీలక నిర్ణయం తీసుకున్నా మహా గొప్ప నేత " స్వర్గీయ అబ్దుల్ కలాం ఆజాద్ గారి138 జయంతిని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ గారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాలువ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందు గుల. గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి మనసూర్, అవారి రాజశేఖర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అహర్, అనూష, పట్టణ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఫాసిల్, పట్టణ ఎస్సీసెల్ చైర్మన్ చిన్నారుల ప్రవీణ్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ రామస్వామి, మాజిక్ ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఓమర్, పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, దేవి సింగ్ నాయక్, ముజామిల్, భూపతియాదవ్, పోచందర్, సలీం, బాలరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లలు, మహమ్మద్ సమీయుద్దీన్, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో గ్రామసభలు

• పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన





కౌడిపల్లి నవంబర్ 11 ప్రజా జ్యోతి: శేరి థాండ గ్రామపంచాయతీ మరియు ధర్మసాగర్ గేట్ తండాలో ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో గ్రామసభలు నిర్వహించి రైతులకు వాతావరణ పరిస్థితులు, రానున్న వర్షాకాలం, భూగర్భ జలమట్టం తగ్గుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ పుణ్యవతి మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలమట్టం పరిస్థితులను వివరించి, రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే



ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న వంటి పంటలు, పెసర, మినుము, అలసంద వంటి పప్పుధాన్య పంటలు, పొద్దుతిరుగుడు మరియు వేరుశనగ వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే అనుకూలమైన భూములు, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, రైతులు ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయాన్ని పొందే అవకాశాలను పరిశీలించాలని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రుతుపవనాల రాక, వర్షాల పరిస్థితులు, విత్తనాలు వేసేందుకు అనువైన సమయం గురించి వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి మహేశ్వరి మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి ఆకుకూరలు, బెండ, గోరుచిక్కుడు వంటి కూరగాయలను సాగు చేయాలని, డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులు టమాటా, మిరప, బీరకాయ, కాకరకాయ, సొరకాయ వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.డ్రిప్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు అందించే రాయితీలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న మరియు సన్నకారు రైతులకు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వివిజి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు చేపట్టే పనులను వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు, గ్రామ స్థాయిలో కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. నీటి సంరక్షణకు ప్రతి రైతు, గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. మిషన్ భగీరథ ఏ ఈ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీటి కనెక్షన్ వద్ద ఆన్--ఆఫ్ ట్యాప్ వాల్వ్‌ను ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించి ట్యాప్‌ను వెంటనే మూసివేయడం ద్వారా నీటి వృథాను నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి స్వప్న, ఏ ఈ ఓ నరేందర్, ఉద్యానవన శాఖ అధికారి మహేశ్వరి, తహసీల్దార్ కృష్ణ, ఏం పి డి ఓ శ్రీనివాస్, ఎంపీఓ, ఏ పి ఓ, మిషన్ భగీరథ ఏ ఈ, ఏ ఈ ఆర్ డబ్లు ఏ, గ్రామ సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రీ సర్వే

• మెదక్ ఆర్డీవో రమాదేవి



నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : పకడ్బందీగా రీ సర్వే నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సర్వే అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మండలం కోమటూరు గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ను ఆర్డీవో క్షేత్ర స్థాయిలో



పరిశీలించారు. రీ సర్వేలో భాగంగా సరిహద్దులు, భూ వివాదాలు లేకుండా నిర్వహించి ,రీ సర్వే జరుగుతున్నపుడు రైతులకు సమాచారం తప్పకుండా ఉండాలని అధికారులు ఆమె సూచించారు.

ఉదయం 9:30 అవుతున్న తెరుచుకొని ఆసుపత్రి

• చికిత్స కోసం వచ్చిన రోగుల ఎదురుచూపులు



ములుగు,నవంబర్11 (ప్రజాజ్యోతి) ఉదయం 9:30 అవుతున్న సింగన్న కూడా ఆస్పత్రి గేట్లు,డోర్లు తెరవకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ప్రతిరోజు ఈ ఆసుపత్రి సిబ్బంది పరిస్థితి ఇలాగే ఉంటుందని గ్రామస్తులు,రోగులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్తుందో తెలియదు కనీసం కిందిస్థాయి సిబ్బంది కూడా రాకపోవడం, రోగులకు ప్రాణ సంకటంగా



మారింది. జ్వరం, సర్ది,కడుపునొప్పి,కాళ్ల నొప్పులు,దెబ్బలు తగిలి ఇలా ఎన్నో రకాల అవస్థలతో గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఆసుపత్రి ఉ

న్నదన్న ఆలోచనతో వస్తుంటారు,ఎంతో అవస్థతో ఆసుపత్రికి వచ్చే వరకు తెరిచి ఉండకపోవడం, డాక్టర్,సిబ్బంది లేకపోవడం బాధాకరమని, సమయపాలన పాటించకపోవడం దురదృష్టకరమని వాపోతున్నారు.ఏదో ఒక రోజు ఇలా జరిగిందంటే ఇబ్బంది ఉండదు కానీ ప్రతిరోజు ఇలాగే గేటు,ఆసుపత్రి డోరు మూసి ఉండడం ఎంతో మంది రోగులు ఇబ్బందులకు గురై ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి ఉండి ఏమి లాభం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఆస్పత్రి ఉద్యోగుల తీరు మారకపోవడం దురదృష్టకరమని, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు కలగజేసుకొని ఆస్పత్రి ఉద్యోగుల సమయపాలన పాటించే విధంగా చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతున్నారు.

విద్యా రంగానికి మౌలానా
అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

• ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

• నేటి యువతకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం • జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





నవంబర్ 11 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : విద్యా వైతాళికుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లిమౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగానివాళులర్పించారుఈ నేపథ్యంలో లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1923లో కేవలం 35 సంవత్సరాల వయసులోనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆధునిక విద్యా విధానాలు, విద్యా ప్రణాళికల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అప్పటివరకు అమలులో ఉన్న విద్యా విధానాల్లో మార్పులు తీసుకువచ్చి, దేశ అవసరాలకు అనుగుణంగా నూతన విద్యా విధానానికి పునాదులు వేశారని వెల్లడించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని, విద్యకు ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ ఎలాంటి స్వార్థం లేకుండా దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి, భారత ప్రభుత్వంఅత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి





నంగునూరు నవంబర్ 11(ప్రజా జ్యోతి):- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) తక్షణమే అమలు చేయాలని నంగునూరు మండల 2003 డీఎస్సీ పాత పెన్షన్ సాధన సమితి అధ్యక్షులు సింగిరెడ్డి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనుమల వీరేశం తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఈ న్యాయమైన సమస్యను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించి వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరారు.బుధవారం నాడు మండల కేంద్రమైన నంగునూరులో నిర్వహించిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైన తేదీని ప్రామాణికంగా తీసుకొని పాత పెన్షన్ వర్తింపజేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ 2003 ద్వారా ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ 2004 సెప్టెంబరు 1వ తేదీ కంటే ముందే విడుదలైందని, అయితే వివిధ కారణాల వల్ల నియామక ప్రక్రియ అనంతరం ఉపాధ్యాయులు విధుల్లో చేరాల్సి వచ్చిందని వారు వివరించారు. నోటిఫికేషన్ ముందుగా విడుదలైనప్పటికీ, నియామకాలు ఆలస్యమయ్యాయనే కారణంతో కొత్త పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) పరిధిలోకి తీసుకురావడం ఉపాధ్యాయులకు అన్యాయం చేయడమేనన్నారు.ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి 2015 నవంబరు 24న మెమో నంబర్ 6996 ద్వారా సంబంధిత ఉపాధ్యాయుల వివరాలను ప్రభుత్వం సేకరించిందని గుర్తుచేశారు. అయితే వివరాల సేకరణ జరిగి దాదాపు దశాబ్ద కాలం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తుది నిర్ణయం తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమస్యపై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోకపోవడం ఉపాధ్యాయులను నిరాశకు గురిచేస్తోందన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 158 ద్వారా 2004 సెప్టెంబరు 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వెలువడిన ఉద్యోగ నియామకాల విషయంలో సంబంధిత ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేసే నిర్ణయం తీసుకుందని వారు ప్రస్తావించారు. అదే తరహాలో నోటిఫికేషన్ ద్వారా ఎంపికై తెలంగాణలో విధుల్లో చేరిన ఉపాధ్యాయుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఒకే కాలంలో నోటిఫికేషన్ వెలువడిన నియామక ప్రక్రియకు సంబంధించి రెండు రాష్ట్రాల్లో భిన్నమైన పరిస్థితులు ఉండటం ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం కూడా పరిశీలించి, ఇక్కడి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు తమ జీవితంలో విలువైన సంవత్సరాలను విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి అంకితం చేస్తున్నారని, ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతమైన జీవనం సాగించేందుకు పెన్షన్ ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానం అనేది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదని, దీర్ఘకాలం ప్రభుత్వ సేవలందించిన ఉద్యోగులకు వృద్ధాప్యంలో భరోసా కల్పించే సామాజిక భద్రతా వ్యవస్థ అని వివరించారు.సుదీర్ఘకాలంగా ప్రభుత్వ విద్యారంగానికి సేవలందిస్తున్న 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను ఇకపై జాప్యం చేయకుండా సంబంధిత శాఖలతో సమీక్షించి, 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన అర్హులైన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేసేలా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని అనుమల వీరేశం డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు గడీల శ్రీకాంత్, జైపాల్ యాదవ్, కొత్తపల్లి రవి, రామకృష్ణ, రాములు, మహమ్మద్ ఆశ్రఫ్, నిమ్మ భాస్కర్ రెడ్డి, మట్ట శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశం, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లో ధాన్యాన్ని విక్రయించాలి

• దళారులను నమ్మి మోసపోవద్దు

• ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఇస్తుంది

• ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

• పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాస్







దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాస్ అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మార్కెట్ కార్యాలయంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....రైతులకు ధాన్యం విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా,పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రైతులకు అవసరమైన సహకారం అందించాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు.తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన అనంతరం అధికారులు ఆన్‌లైన్ ట్యాబ్‌లో లేదా ట్రక్ షీట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేస్తారని పేర్కొన్నారు. ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర ఎం ఎస్ పి, బోనస్ మొత్తాలను విడివిడిగా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని వివరించారు.కావున రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు వర్తించే బోనస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు తునికి సురేష్, అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్, మహమ్మద్ చాంద్ మియా, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అస సులోచన స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మట్ట కిషన్ రెడ్డి ,ఆకుల భరత్,కడుదురి నరేందర్ రెడ్డిమెట్ల సంజీవ్,చల్లూరి బాల్ రెడ్డిపర్స నర్సింలు, మహమ్మద్ అజీజ్, కొండే స్వామి రెడ్డి చారి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మిరుదొడ్డి, నవంబర్ 11, (ప్రజా జ్యోతి): మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కంచర్ల విజయేందర్ గౌడ్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దెల రాజేశం బుధవారం పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెల రాజేశం మాట్లాడుతూ కంచర్ల విజయేందర్ గౌడ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందే అర్హత కలిగిన సంక్షేమ పథకాలు కుటుంబానికి అందేలా తన వంతు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పరశురాం గౌడ్, కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ రైస్ మిల్ సీజ్.. సొమ్ము రాబటాల్సిందే.?

పవన్ రైస్ మిల్లుపై సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక దాడి.!

సర్కార్ సొమ్ము కోట్ల రూపాయలు స్వాహా!

పవన్ రైస్ మిల్ యజమానిపై క్రిమినల్ కేస్

రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారిని వనజాత

సివిల్ సప్లై శాఖకు కోట్ల రూపాయల గండి..

ఇబ్రహీంపట్నం నవంబర్ 11 ప్రజాజ్యోతి:
సివిల్ సప్లై శాఖకు రావలసిన కోట్ల రూపాయల సర్కార్ బియ్యాన్ని, పవన్ రైస్ మిల్ ఇండస్ట్రీస్ యజమాని కాజేశారని సివిల్ సప్లై అధికారుల్ని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, శేరిగూడ నుండి మంగళపల్లి వెళ్లే దారిలో హెచ్ పి పెట్రోల్ పంపు వెనుక ఉన్న పవన్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులోని అవినీతి బాగోతాలు బయటప డ్డాయి. బుధవారం రంగారెడ్డి జిల్లా పౌర సరఫరా అధికారిని వనజాత అధ్యర్యంలో పలుపురు అధికారులు పవన్ రైస్ మిల్లులో



ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీంతో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా సీడ్స్ సప్లై అధికారిని మాట్లాడుతూ.. గత మూడు హేర్యాయాలుగా సర్కార్కు రావాల్సిన బియ్యాన్ని అందించకుండా, అవినీతి అధికారులతో కలిసి అక్రమాలకు పాల్పడ్డట్లు బట్టబయలైందని ఆమె తెలిపారు. 176000 వేల 40 కేజీల వరి ధాన్యం బస్తాలు ఉండాల్సిన నేపథ్యంలో కేవలం 7600 దర్శమిచ్చాయని అన్నారు. సర్కారు సివిల్ సప్లై శాఖకు అందించాల్సిన బియ్యాన్ని ప్రైవేట్ గా గజరాజు, హెచ్ఎంటి, కర్నూల్ రైస్ బస్తాలలో నింపి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని సివిల్ సప్లై అధికారులు తెలిపారు.

పవన్ రైస్ మిల్ సీజ్.. సొమ్ము రాబటాల్సిందే.?

సర్కారుకు ఇవ్వాల్సిన బియ్యాన్ని పవన్ రైస్ మిల్ యజమాని అమిత్ కుమార్ చౌదరి, బహిరంగ మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకున్నాడని అన్నారు. అతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి కాజేసిన సొమ్ము రాబట్టేంతవ రకు రైస్ మిల్ సీజ్ చేయడం జరుగుతుందని, సివిల్ సప్లై అధికారిని వనజాత తెలిపారు.
పవన్ రైస్ మిల్లులో కోట్ల రూపాయల అవినీతి.? ఇబ్రహీంపట్నం మండలం, చింతప ల్లిగూడలోని పవన్ రైస్ మిల్లులో పౌరసరఫ రాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. రైతుల వద్ద సర్కార్ కొన్న ధాన్యాన్ని సివిల్ సప్లైకి అప్పగించే ముందు మిల్లింగ్కు ఇచ్చే సీఎంఆర్ బియ్యం అప్పగింతలో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో డిసిఎస్ఓ వనజాత సోదాలు నిర్వహించారు. మూడు పర్యాయాలకు కలిపి సుమారు రూ.21కోట్ల మేర అవినీతి జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఆమె తెలిపారు.

చలికాలంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి: డా శ్రీనివాస్ రెడ్డి

పరిగి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):
చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, చల్లని గాలుల వల్ల వృద్ధులు, పిల్లల్లో జలుబు, దగ్గు, అస్తమా, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు పెరిగే అవకాశం ఉందని పరిగి ఏరియా ఆసుపత్రి వైద్యుడు డా. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉదయం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు మాస్కులు ధరించడం ద్వారా వైరస్లు, వాయు కాలుష్యం నుంచి రక్షణ పొందవచ్చన్నారు. బయటకు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ చిన్న అలవాటు అంటువ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. చలికాలంలో దాహం ఎక్కువగా అనిపించకపోవడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే శరీరానికి ఈ కాలంలో తగినంత నీరు అవసరం నీటి కొరత వల్ల గొంతు ముక్కు లోనీ లోపలి పొరలు పొడిబారవచ్చు. తగినంత నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలని సూచించారు.



అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి పథకం అమలు

చిన్నారులకు ఉదయం అల్పాహారం

కరణ్ కోట్ అంగన్వాడీ కేంద్రంలో అల్పాహారం తినిపిస్తున్న అంగన్వాడి టీచర్

తాండూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి :
మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారం



అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య లక్షి పథకం అమలు చేస్తుంది. తాజాగా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలోని అరవ నంబర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అంగన్వాడీ టీచర్ లక్షి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో నమోదైన చిన్నారులకు ఉదయం పూట అల్పాహారం సిద్ధం చేయడం కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఉప్మా మిశ్రమం, కిచిడి మిశ్రమం ను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. దీంతో చిన్నారులకు మరింత బలవర్ధకమైన ఆహారం అందించడంలో ఎంతగానో దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే మధ్యాహ్నం భోజనం అందిస్తున్న క్రమంలో ఉదయం అదనంగా అల్పాహారం అందించడం జరుగు తుందని చెప్పారు. చిన్నారులకు అంగన్వాడీలో తొలిముద్ద ఆరోగ్యానికి బాట అనే లక్ష్యసాధనలో ఈ పథకం అమలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నిక

బషీరాబాద్ మండల రిపోర్టర్స్ నరసింహులు కు ఘనంగా సన్మానం

బషీరాబాద్, నవంబర్ 11, ప్రజా జ్యోతి:
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే ఐజేయు) వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బషీరాబాద్ మండల సాక్షి రిపోర్టర్ బొల్లా



నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఐదుగురు నామినేషన్లు వేయగా, రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా బొల్లా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో మండల రిపోర్టర్స్ బొల్లా నరసింహులుకు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ, తనను ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టుల సమస్య ఇళ్ల స్థలాలు ఇండ్లు,హెల్త్ కార్డు పలు విషయలపై మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డికి గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ జిల్లా ఎమ్మెల్యేలకు ఇట్టి విషయంపై టియు డబ్ల్యూ ఐజేయు జిల్లా సంఘం ద్వారా తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. బషీరాబాద్ సీనియర్ రిపోర్టర్స్ ప్రత్యేకంగా సన్మానించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివకుమార్ కార్యదర్శి సైమన్ సీనియర్ రిపోర్టర్స్ రామ్ రెడ్డి చెన్నారెడ్డి రమేష్ నర్సింలు శ్రీధర్ శాంతు పాష మహాదేవప్పగోపాల్ తదితరులు పాల్గొన్నారు

ఎండిపోయిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

పాలమూరు రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం.. రెండేళ్లలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

పరిగి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):
గండీడ్, మహమ్మదాబాద్, హన్వాడ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను మాజీ మంత్రి



శ్రీనివాస్ గౌడ్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణలో వలసలు తగ్గి, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మళ్లీ వలసలు ప్రారంభమ య్యాయని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో వర్షాలు కురిసినప్పుడు వచ్చే నీటిని ఒడిసిపట్టేందుకు కేసీఆర్ హయాంలో రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం దాదాపు 90 శాతం పూర్తయినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందని ఆరోపించారు. ఆ పనులు పూర్తయి ఉంటే కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందేదని అన్నారు.
800 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీటిని తీసుకెళ్లిన



పాలకులు, కేవలం 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలమూరు రైతుల పొలాలకు సాగునీరు అందించలేకపోయా రని విమర్శించారు. మరో రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, పాలమూరు ప్రాంత రైతులకు కరువు, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ దయ్యాల నర్సమ్మ

కొత్తూరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):
కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామంలో జిపి నిధులు రూ.రెండు లక్షలతో సర్పంచ్ దయ్యాల నరసమ్మ అండర్ డ్రైనేజ్





పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ సభ్యుల గ్రామ పెద్దల సహకారంతో మరింత పనులు వేగవంతం చేస్తామని ఆమె తెలిపారు.గ్రామ పంచాయతీలో ప్రతి వార్డులో అండర్ గ్రౌండ్ చేయిస్తామని సర్పంచ్ దయ్యాల నరసమ్మ తెలిపారు.పారి శుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉంటేనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈటమోని వెంకటమ్మ, సెక్రెటరీ పరమేష్ యాదవ్,వార్డు సభ్యులు సిహెచ్ నవీన్, రాఘవేందర్ రెడ్డి,యాదయ్య, లావణ్య,నాయకులు మంగలి వెంకటయ్య ప్రభాకర్ గుప్తా,దయ్యాల సంతోష్ కుమార్,రవి గుప్తా,శేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవ అవగాహన కార్యక్రమం

తాడి బోయిన రామస్వామి

శేరిలింగంపల్లి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి):
జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడ పరిధిలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యా శాఖామాత్యులు భారతరత్న అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్ మానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పవన్ కుమార్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విభాగం ఆచార్య తాళ్ళ సుమాలిని గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా నిలచి విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలామ్ ఆజాద్ అని కొనియాడారు.ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో 10 సంవత్సరాలు కారాగార శిక్ష అనుభవించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు,గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.ఆయన బహు భాషా కోవిదుడు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ,హిందీ, పర్షియన్, బెంగాలీ భాషల్లో నిష్ణాతులు.. ఆయన స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యా శాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు



అలాగే 1952 వ సంవత్సరంలో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమీషన్ లు ఏర్పాటు చేశారు. నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి.అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది.విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకుని ప్రపంచ స్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా రాణించాలంటే కృషి, పట్టుదల,ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకో వాలి. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమై నంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి అని సూచించారు.చెడు అలవాట్లకు అంటే ధూమపానం,మద్యపా నము, మాదక ద్రవ్యాలు వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలి.పౌష్టికాహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామం,ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి.నిత్యం పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చు కుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటుపడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు రామేశ్వరరెడ్డి,ప్రభాస్ కుమార్, మధు, జాఫర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండి కృష్ణ ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం

హాజరై ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్

కొత్తూరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):
కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి కృష్ణ ఇంట్లో నిర్వహించిన సత్యనారాయణ



స్వామి వ్రతంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సత్యనారా యణ స్వామి ఆశీస్సులతో ఆ కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్ట కుమార్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్,మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మొర్ర శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అనాసా జి స్పేసెస్ నూతన షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,నవంబర్ 11 (ప్రజాజ్యోతి):
ఈసీఐఎల్‌లోని అనాసా జి స్పేసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలి నూతన స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



నాణ్యమైన ఉత్పత్తులతో వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెడుతున్న అనాసా జి స్పేసెస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

గడిబురుజు ఆస్తుల పరిరక్షణకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సమరశంఖం!

ఆస్తులను కాపాడుకునే పోరాటంలో ప్రాణాలు పోయినా వెనక్కి తగ్గను ఎమ్మెల్యే సంజయ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నన్ను కొనలేక పోయారు.. మీరు నన్ను కొంటారా?

సభకు రావొద్దంటూ కుల సంఘాల నాయకులకు బెదిరింపు ఫోన్ కాల్స్.. నాకు కూడా ఫోన్లు వచ్చాయి

కోరుట్ల ప్రజలు భయపడే వ్యక్తులు కాదు..

చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు



కోరుట్ల,నవంబర్ 11 ప్రజాజ్యోతి:

కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడిబురుజు ఆస్తుల పరిరక్షణ కోసం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గళమెత్తారు. గడిబురుజుకు సంబంధించిన విలువైన ఆస్తులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాలకు చారిత్రక వారసత్వ సంపదను అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ ఆస్తుల పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటంలో ఎంతటి ఒత్తిళ్లు ఎదురైనా, చివరకు ప్రాణాలు పోయినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.గడిబురుజు ఆస్తుల పరిరక్షణ కోసం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. కోరుట్ల ప్రజలు ఎవరికీ భయపడే వ్యక్తులు కాదని, న్యాయం కోసం పోరాడే ధైర్యం, చైతన్యం ఉన్న ప్రజలని పేర్కొన్నారు. చారిత్రక ఆస్తులను కాపాడుకోవాల్సిన సమయంలో ప్రజలను భయపెట్టడం, బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ సభకు హాజరుకావద్దంటూ పలువురు కుల సంఘాల నాయకులకు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చినట్లు తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు.అంతేకాకుండా ఈ సభకు సంబంధించి తనకు కూడా ఫోన్ కాల్స్ వచ్చాయని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, చారిత్రక ఆస్తుల పరిరక్షణ కోసం నిర్వహించే సభలకు వెళ్లవద్దని బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. బెదిరింపులకు భయపడి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఉండే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సభలో ఎమ్మెల్యే సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నన్ను కొనలేకపోయారు.. ఇక మీరు నన్ను కొంటారా? నన్ను కొనాలంటే మీ ఆస్తులు సరిపోతాయా?" అంటూ ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తనను ప్రలోభాలకు గురిచేయడం కానీ, బెదిరించడం కానీ సాధ్యం కాదని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. గడి బురుజు స్థలానికి సంబంధించి అన్ని పార్టీల కౌన్సిలర్లు, అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు ఏకగ్రీవంగా వెంటనే రద్దు చేయాలని మరోసారి మున్సిపల్ కమిషనర్‌ను కోరుతున్నామని తెలిపారు.

ప్రజల అభిప్రాయాలను, ప్రజా సంఘాల విజ్ఞప్తులను అధికారులు పరిగణనలోకి తీసుకొని సమస్యను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజల్లో ఆగ్రహం పెరిగి పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. గడి బురుజు పరిరక్షణ విషయంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

గడిబురుజు ఆస్తుల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి వ్యతిరేకంగా వ్యవహరించే తన సొంత పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపైనా అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ, వ్యక్తిగత సంబంధాలు అనే తేడా ఉండదని, చారిత్రక ఆస్తుల పరిరక్షణే తనకు ముఖ్యమని పేర్కొన్నారు.తనపై కూడా కేసులు నమోదు చేస్తున్నారని సభలో వెల్లడించిన ఆయన, కేసులకు, బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడుకోవడం కోసం చేపట్టిన ఉద్యమాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోనని హెచ్చరించారు. గడిబురుజు ఆస్తుల పరిరక్షణ అనేది ఏ ఒక్క వ్యక్తికో, ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన విషయం కాదని, ఇది కోరుట్ల పట్టణ ప్రజలందరి బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సమష్టిగా ముందుకు వచ్చి చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.దయచేసి చిల్లర రాజకీయాలు చేయకండి. ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను కాపాడుకునే విషయంలో రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టించవద్దు. అందరం కలిసి గడిబురుజు ఆస్తులను పరిరక్షించుకుందాం అని ఎమ్మెల్యే సంజయ్ కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌తో పాటు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, పట్టణ అఖిలపక్ష ప్రజా సంఘాల అధ్యక్షులు ఎం.డి. ముజాహిద్, గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత భూమేశ్వర్, సీపీఐ నాయకులు సుతారి రాములు, ఎన్‌హెచ్‌ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్, పలువురు కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

అర్హులైన లబ్ధిదారులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం..

నవంబర్ 20లోగా దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల, నవంబర్ 11, ప్రజాజ్యోతి:

జగిత్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించుకున్నవారు లేదా సొంతంగా గోడలు నిర్మించుకుని వాటిపై ఏసీ షీట్లు, టార్పాలిన్ కవర్లతో నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ పథకం కింద 600 చదరపు అడుగుల లోపు విస్తీర్ణంలో ఉన్న ఇళ్లకు మిగిలిపోయిన నిర్మాణ పనులను పూర్తి చేసుకునేందుకు ఒక్కో లబ్ధిదారునికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నారు. అర్హులైన వారు సంబంధిత మండల కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారాలను తీసుకుని పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్ ధ్రువపత్రం జిరాక్స్, ఇప్పటికే నిర్మించిన గృహానికి సంబంధించిన ఫొటోలను జతచేయాలి. పూర్తి చేసిన దరఖాస్తులను 2026 నవంబర్ 20వ తేదీలోగా సంబంధిత మండల కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తు ఫారాలు జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యాలయం, కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 124, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జగిత్యాలలో ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు

వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన 167 మంది యువతీ యువకులు

జగిత్యాల, నవంబర్ 11, ప్రజాజ్యోతి:

జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 167 మంది యువతీ యువకులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జానపద నృత్య విభాగంలో 9 బృందాలు, జానపద గేయాల విభాగంలో 5 బృందాలు,



పెయింటింగ్ విభాగంలో 12 మంది, కవిత్వం (పోయెట్రీ) విభాగంలో 15 మంది పాల్గొని పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ కళా రంగాల్లో యువతను ప్రోత్సహించడం, వారిలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మూడో వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి , ఎస్‌కేఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్‌కేఎస్‌ఆర్ బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్, గర్ల్స్ కళాశాల తరపున ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు పరశురాం గౌడ్, యువజన సంఘాల నాయకులు రాజేష్, విక్రమ్ రెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత కొండ రవి తదితరులు పాల్గొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎలిగేటి రాజేంద్రప్రసాద్, సతీష్, పరశురాం గౌడ్, శ్యాంసుందర్ వ్యవహరించారు. వారి పర్యవేక్షణలో పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

మల్లాపూర్, నవంబర్ 11 ప్రజాజ్యోతి:



మండలంలోని వాల్గొండ తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలను అభినందించి, నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటి కల నెరవేరడంతో పేద కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గూడు లేని నిరుపేదలకు సొంతింటి భాగ్యం కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వాల్గొండ సర్పంచ్ వసంత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, నాయకులు జమాల్, రాజేందర్, కిషన్, కిరణ్, రవి, గంగాధర్, ప్రభాకర్, ఆశయ్య, యువజన నాయకులు బద్ధి విక్కీ, గౌతమ్, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

మల్లాపూర్, నవంబర్ 11, ప్రజాజ్యోతి:

రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వ మద్దతు



ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం చిట్యాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సంపతి శంకరమ్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రణయ్, సీఈవో శేఖర్ రెడ్డి, డైరెక్టర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలనగర్ పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి.

బాలనగర్ ప్రాథమిక పాఠశాలలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్య ప్రాముఖ్యత, సమాజ అభివృద్ధిలో విద్య పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు వెంకటేశం మరియు విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు

జగిత్యాల, నవంబర్ 11, ప్రజాజ్యోతి.

స్వతంత్ర భారతదేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి, గుణాత్మక విద్యకు పునాదులు వేసిన తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు



చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ పేర్కొన్నారు. బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించుకుంటారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి కేంద్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆజాద్ సుమారు 11 సంవత్సరాల పాటు దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. సమగ్ర విద్యావిధాన రూపకల్పనకు పునాదులు వేయడంతో పాటు ప్రాథమిక, ఉన్నత, మాధ్యమిక విద్యాభివృద్ధికి ప్రత్యేక కమిషన్ల ఏర్పాటుకు కృషి చేశారని పేర్కొన్నారు. విద్యారంగంలో ఉన్నత ప్రమాణాల సాధనకు యూజీసీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని, సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. భారతీయ సంస్కృతి, కళలు, సంగీతం, సాహిత్య పరిరక్షణకు కూడా విశేష సేవలందించారని కొనియాడారు. విద్య ద్వారానే వ్యక్తి, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని చాటిచెప్పిన ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కిషన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక

అధ్యక్షుడిగా బి.సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

ధర్మారం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

ధర్మారం మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా ధర్మారం గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యుడు బొమ్మగాని



సతీష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షురాలు నాగవేల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి తప్పట్ల మోహన్, నియోజకవర్గ ఇంచార్జి తీగల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్‌లో మండల వార్డు సభ్యుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండల కమిటీ వివరాలు:

అధ్యక్షుడిగా బొమ్మగాని సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్మ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా రేపవేణి మహేష్, ఉపాధ్యక్షులుగా రెడపాక లక్ష్మణ్, మేకల కోమల్, చల్ల గంగారెడ్డి, కోమటిరెడ్డి తిరుపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఇస్లావత్ రాజేందర్ నాయక్, కాదాసి ప్రసాద్, కోరే మహేష్, గుంటి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నెవనందుల వెంకటేష్ ఎన్నికయ్యారు.మహిళా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షురాలిగా ఇందూరి శిరీష, ప్రధాన కార్యదర్శిగా సిరికొండ మమత, ఉపాధ్యక్షులుగా రెండ్ల అనిత, ముద్ద పుష్ప, అరుగుల వెంకటేశ్వరి, జాయింట్ సెక్రటరీలుగా సాద మౌనిక, అర్దవెల్లి రజిత, సెక్రటరీలుగా గూడెపు స్వరూప, బోట్ల విజయ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ ప్రతినిధులకు, వార్డు సభ్యులకు బొమ్మగాని సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండలంలోని వార్డు సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు..

లబ్ధిదారులను బెదిరిస్తూ ఒక్కో ఇంటికి రూ.లక్ష డిమాండ్

కలెక్టర్ కి వినతి పత్రం న్యాయం చేయాలని 17వ వార్డు ప్రజల విజ్ఞప్తి

జమ్మికుంట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులను కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్ల పేరుతో వేధిస్తున్నారని వార్డు ప్రజలు ఆరోపించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన 27 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులను బెదిరిస్తూ ఒక్కో ఇంటికి రూ.లక్ష చొప్పున డబ్బులు డిమాండ్ చేస్తున్నారని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే గృహ పథకంలో కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించడం అన్యాయమని, దీనివల్ల నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఓ రిటైర్డ్ ఉద్యోగి కూడా ఉన్నట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ఈ విషయాన్ని సంబంధిత పోలీసు టాస్క్‌ఫోర్స్ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, లబ్ధిదారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత పేద కుటుంబాలకు న్యాయం చేయాలని 17వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు



వేములవాడపట్టణపారిశుధ్యంపై సమీక్ష సమావేశం

వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి.

వేములవాడ మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు,పట్టణ పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డ్ అధికారులు, జవాన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి



వార్డులో ప్రతిరోజూ చెత్త సేకరణ సక్రమంగా జరగాలని, రోడ్లు, మురికి కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు బాధ్యత గా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడవేయకుండా ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. పారిశుధ్యం కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అన్నారు. తడి చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తను పొడి చెత్తగా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించి సహకరించాలని ప్రజలను కోరారు. పారిశుధ్య సమస్యలు గుర్తించిన వెంటనేపరిష్కరించాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణచేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ జవాన్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్‌కు ఘన సన్మానం

సుల్తానాబాద్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంబేద్కర్‌నగర్‌కు చెందిన పల్లె శ్రీనివాస్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల



దయాకర్, సంఘం అధ్యక్షులు ఆసంపల్లి కనుకయ్య, న్యాతరి మహేందర్, తిప్పారపు దివాకర్ ఆధ్వర్యంలో పల్లె శ్రీనివాస్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్, సతీష్, కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరస్వామి అన్నదానట్రస్టుకు ₹1,00,001విరాళం

వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్టుకు వరంగల్‌కు చెందిన వేముల సువర్ణ – నాగరాజు దంపతులు ₹1,00,001/– (లక్ష ఒక రూపాయి) నగదును విరాళంగా అందించారు. బుధవారం ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో పిఆర్ఓ పెరిక శ్రీనివాస్‌కు వారు ఈ విరాళం నగదు రూపంలో అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు దంపతులకు వేదాశీర్వచనం తో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



చల్లగుండ్లను అభినందించిన కిష్టారం సర్పంచ్ రాజేశ్వరి



సత్తుపల్లి నవంబర్11(ప్రజా జ్యోతి) ఇటీవల నూతనంగా నియమించబడ్డ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు ను కిష్టారం సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ నాకు ఈ పదవి అప్పగించినందుకు పెద్దలు ఎమ్మెల్యే రాగమయి దయానందుకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వారికి చేదోడుగా ఉండి, వారికోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ విధంగా సన్మానించిన గ్రామస్తులు రాబోయే ఎన్నికల్లో మా గ్రామం నుంచి ఎమ్మెల్యేకు మంచి మెజారిటీ ఇస్తానని అందరూ కలిసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జువ్వాజి అప్పారావు, చిలుకూరి మోహన్ రెడ్డి ,ములకలపాటి విష్ణువర్ధన్ రావు, నరుకుల్ల నరసింహారావు,దొడ్డా నాగేశ్వరరావు, పానేం ఈశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొప్పుల నరేందర్ రెడ్డిని పరామర్శించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి నవంబర్11(ప్రజా జ్యోతి) రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల నరేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయం కాగా, గాయపడిన విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి, ఆయనను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు పరిశీలించి , విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు, పువ్వాళ్ళ ఉమా, కొత్తూరు గ్రామస్తులు ఉన్నారు.

గ్రామ మహిళ సమైక్య భవనాలకు శంకుస్థాపన



చింతకాని నవంబర్ 11ప్రజాజ్యోతి :మండలంలోని బస్వాపురం, రామకృష్ణాపురం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన గ్రామ మహిళా సమైక్య భవనం లకు మతికేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సర్పంచులు ఆవుల నరసింహారావు,గాదె నాగమణి లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి దోసరి గోపి పాల్గొన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి శర వేగంగా నడుస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు గాదే రామారావు, చంద్రకానీ నరసింహారావు నాయకులు ఆలస్యం బసవయ్య ,ఎస్కే కాసిం, తిరుపతి గోవిందరావు ,రాసాల మోహన్ రావు సయ్యద్ ఉస్మాన్ ,కుక్కల గోపి,బల్లెం పుల్లయ్య,బద్దల నరసింహారావు గ్రామ సమైక్య సభ్యులు,వార్డు సభ్యులు,మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో
ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం) వేడుకలను బుధవారం ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ చేసిన త్యాగాలను,మత సామరస్యం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఆధునిక భారత విద్యా వ్యవస్థకు ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.యువత,విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొని మహనీయుడికి నివాళులర్పించారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

- జాతీయ విద్యా దినోత్సవాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా



కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ నవంబర్ 11,(ప్రజా జ్యోతి) భారతదేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ముస్లిం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, దేశంలో విద్యావ్యాప్తికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన హయాంలోనే ఐఐటీలు, ఐఐఎంలు, యూజీసీ వంటి విద్యాసంస్థలకు పునాదులు పడ్డాయని గుర్తుచేశారు.ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించాల్సి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకుడు కావడంతోనే ఆయన సేవలను విస్మరిస్తున్నారనే భావన కలుగుతోందని వ్యాఖ్యానించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయితే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ మైనార్టీల సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. ఇదే విధానం కొనసాగితే రానున్న ఎన్నికల్లో ప్రజల నుంచి తగిన గుణపాఠం తప్పదని యాకూబ్ పాషా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లా బేగ్, కార్యదర్శి ముంతాజ్ అలీ, ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.



భారత తొలి విద్యాశాఖ
మంత్రి సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే రాగమయి

- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు





సత్తుపల్లి నవంబర్11(ప్రజా జ్యోతి) భారత తొలి విద్యాశాఖ మంత్రి సేవలు చిరస్మరణీయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం భారత స్వతంత్ర సమరయోధుడు, గొప్ప విద్యావేత్త ,జాతీయ నాయకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి,ఆయన జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశం కోసం పోరాడిన వ్యక్తి అని, తొలి విద్యాశాఖ మంత్రి అని, ఆయన చేసిన విద్యారంగా సేవలో ఎనలేనివి అని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారని, మహాత్మా గాంధీతో కలిసి బ్రిటిష్ వాళ్లపై తిరుగుబాటు చేశారని, భారతదేశ ప్రజల్లో జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు ఎనలేని కృషి చేసినారని తెలియజేశారు. స్వతంత్ర అనంతరం ఆయన శాఖ మంత్రిగా కొనసాగుతూ, మతసామరస్యం, లౌకికవాదం జాతీయ సమైక్యత వాటికి పెద్దపీట వేశారు.ఆయన సేవలు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పవర్ పుల్ పురస్కారము భారతరత్న అవార్డును ప్రధానం చేశారు. ఆయన జయంతి ఈరోజు విద్యా దినోత్సవం గా నిర్వహించారు. అలాంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం నా అదృష్టమని తెలిపారు. ఆ కాలంలోనే మహిళా విద్యకు ప్రాధాన్యత, సాంకేతిక, ఉన్నత విద్యాభివృద్ధి కృషి ,భారత తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు, 14 ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య కోసం కృషి వంటి బృహత్రమైన పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు నజీమా షరీఫ్ ,జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రామారావు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,అది సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు అలంకరించి, ఘన నివాళులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ఆసిఫ్ అలీ,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి యశ్వంత్,జిల్లా కాంగ్రెస్ కమిటీ,కార్పొరేషన్ కమిటీ సభ్యులు,శ్రేణులతో కలిసి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖస్వాతంత్ర్య సమరయోధులుగా,భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా మరియు ఇస్లామిక్ వేదాంతవేత్తగా సుపరిచితులని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ 1912 లో అల్ హిలాల్ మరియు అల్ బలాల్ అనే పత్రికలను స్థాపించి ప్రజల్లో స్వాతంత్ర్య భావాలను రగిల్చినారని ఆ తర్వాత 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరి,1923 లో డిల్లీలో జరిగిన ప్రత్యేక కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా అతి పిన్న వయస్సులో ఎన్నికయ్యారని,1940 నుండి 1946 వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని,సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని సుమారు 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారని అనంతరం1947 ఆగస్టు 15 నుండి 1858 ఫిబ్రవరి 22 న మరణించే వరకు భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు సేవలు అందించారని దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్,ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్,ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ వంటి సంస్థలను మరియు ఖరగ్ పూర్ ఐ ఐ టి ని స్థాపించడం కీలక పాత్ర పోషించి సేవలు అందించారని భారతదేశంలో భావి తరాలకు అత్యున్నత విద్య అందించటానికి బంగారు బాటలు వేశారని సేవలను కొనియాడుతూ వారి ఆశయసాధనకు కృషి చేయాలని మనం అందరం వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్,నాగటి చంద్రశేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,వేల్పుల మురళి,కిలారు వెంకట రమణ, ,భూక్య సురేష్ నాయక్,పుల్లారావు,నాగరాజు,నగర కాంగ్రెస్ నాయకులు ఫజల్ ,ధోన్ వాన్ వెంకట్రావు నాయక్,పోతగాని రమణ, జాని వినయ్, పంది రాజు గౌడ్, దామా స్వరూప, రేఖా భార్గవి, అన్నపూర్ణ, రమాదేవి, చంద్రిక, నీలవేణి, దివ్య, రజనీ, ప్రవంతి, జరీనా పద్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు
జిల్లా వ్యాప్తంగా ముందస్తు వ్యవసాయ కార్యాచరణ

- నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి • వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11 ,(ప్రజా జ్యోతి) కొత్తగూడెం జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, లోటు వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు ప్రణాళికతో పలు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల లభ్యత, సాగునీటి వనరుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో రైతులు పంటల సాగులో తగిన మార్పులు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పంటల సాగు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు తగిన సూచనలు అందిస్తున్నారు. నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగును తగ్గించి, నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా సాగునీటి లభ్యతపై అనిశ్చితి ఉన్న ప్రాంతాల్లో నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా స్థానిక పరిస్థితులకు అనువైన ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించాలన్నారు. రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో మొత్తం 2,00,529 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, రబీ 2026-27 సీజన్‌లో సుమారు 1,38,695 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. గత సీజన్‌తో పోలిస్తే సాగు విస్తీర్ణం సుమారు 31 శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో 89,348 ఎకరాల్లో సాగైన వరి పంటను ఈ సీజన్‌లో 29,300 ఎకరాలకు పరిమితం చేయాలని అంచనా వేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు . అదే సమయంలో పప్పుధాన్యాల సాగును 1,053 ఎకరాల నుంచి 9,300 ఎకరాలకు, నూనెగింజల సాగును 1,951 ఎకరాల నుంచి 3,509 ఎకరాలకు పెంచేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని బోరుబావుల పరిస్థితిని మండలాల వారీగా సమీక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 60,957 బోరుబావులు ఉండగా, వీటిలో 49,978 బోరుబావులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, 10,979 బోరుబావుల్లో పాక్షికంగా నీటి లభ్యత ఉందని, పూర్తిగా ఎండిపోయిన లేదా పనిచేయని బోరుబావులు లేవని నివేదికలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.పంటల్లో నేల తేమ తగ్గకుండా మల్చింగ్ పద్ధతిని అవలంబించాలని, బిందు సేద్యం వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులను వినియోగించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్, యూకలిప్టస్ తోటల వరుసల మధ్య వేరుశనగ, అరటి, మినుము వంటి అంతర పంటలు సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అయితే చెట్ల మధ్య దూరం, పంటకు అందే సూర్యరశ్మి, నేలలో తేమ, చెట్ల వయస్సు వంటి అంశాలను పరిశీలించి స్థానిక పరిస్థితులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రమే అంతర పంటల సాగుకు సలహాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. దీనివల్ల అందుబాటులో ఉన్న భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అన్నారు .అశ్వారావుపేట మండలంలో యూకలిప్టస్ తోటల్లో మినుము అంతర పంటగా సాగు చేస్తున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంట ఎదుగుదల దశ, నేలలో తేమ పరిస్థితులు, చెట్ల మధ్య అంతరం, పంటకు అందుతున్న వెలుతురు వంటి అంశాలను పరిశీలించి, అంతర పంటల సాగులో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు అందించాలని అధికారులకు తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ఎం ఎస్ ఎ పి 2026-27 పథకం కింద సబ్సిడీపై పప్పుధాన్యాల విత్తనాలను రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో 'కేత్ బచావో అభియాన్' కార్యక్రమం ద్వారా 2026 అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు జిల్లాలోని గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల ఎంపిక, నేలలో తేమ సంరక్షణ, సాగునీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులను భాగస్వాములను చేసి రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని రైతులందరూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

- వైద్య చికిత్స కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత




భద్రాచలం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద మహిళ వైద్య చికిత్సకు వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించింది. భద్రాచలం పట్టణానికి చెందిన మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమె భర్త మాడుగుల సత్యనారాయణ వైద్య ఖర్చుల కోసం ఫౌండేషన్‌ను సంప్రదించారు. దీనిపై స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ మేరకు బుధవారం భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ చేతుల మీదుగా రూ.10 వేల చెక్కును బాధిత మహిళ భర్త సత్యనారాయణకు అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి చేయూతనందించిన వసుధ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సట్ల రాజు, వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే పారదర్శ కంగా నిర్వహించాలి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి): భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, ప కడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్, పౌర సం బంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి అధి కా రులను ఆదేశించారు. రీస ర్వేలో నాణ్యతకు ప్రా ధాన్య త ఇవ్వాలని, తొందరపాటు తో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి రీసర్వే పురోగతిని స మీక్షించారు. నవంబర్ నెలా



ఖరులోగా ప్రతి జిల్లాలో తొ లి విడతగా ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశిం చారు. ప్రతి మండలంలో ప్ర త్యేక సర్వే బృందాలను ఏ ర్పాటు చేసి, లైసెన్స్‌డ్ సర్వే యర్ల సేవలను వినియోగిం చుకోవాలని సూచించారు. రీసర్వే సమయంలో రైతుల కు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో నే సర్వే నిర్వహించాలని, అ భ్యంతరాలను స్వీకరించి పరిష్కరించాలని తెలిపా రు. అసైన్డ్ భూముల పట్టా లు, భూముల విస్తీర్ణం, ప్ర భుత్వ భూములు, గతంలో సేకరించిన భూముల వివ రాలను క్షుణ్ణంగా పరిశీలిం చాలని ఆదేశించారు. రా బో యే ఏడాదిన్నరలో మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే పూర్తి చేయాలని ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీసర్వేలో అక్ర మాలు, అవకతవకలకు పా ల్పడే అధికారులపై సస్పెన్ష న్‌తో పాటు క్రిమినల్ కేసు లు నమోదు చేస్తామని హె చ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీ వో జగదీశ్వర్ రావు, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే ఓటర్ల జాబితా పారదర్శకత: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

సమగ్ర ఓటర్ సవరణ, ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాజకీయ పార్టీల పూర్తి భాగస్వామ్యం,సమన్వయం తోనే పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమగ్ర ఓటర్ల సవరణ (సర్ - 2026), పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ శరవేగంగా సాగుతోంద న్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో నివాసంలో లేనివారు, స్థలం మారినవారు,మృతి చెందినవారు, నకిలీ,రెండోసారి నమోదైన ఓటర్ల పేరుతో ఏఎస్ డిడి కేటగిరీ కింద తొలగించిన ఓటర్లకు తుది జాబితాలో పేరు చేర్చుకోవడానికి ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు.జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి వ్యాప్తంగా మొత్తం 1,57,854 మందిని ఏఎస్ డిడి కేటగిరీ కింద గుర్తించినట్లు తెలిపారు.ఇందులో శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారినవారు 1,01,549 మంది,మరణించినవారు 33,380 మంది, ఇతర నియోజకవర్గాల్లో ముందే ఓటు నమోదు పొందినవారు 11,004 మంది,గైర్హాజరైనవారు 11,371 మంది ఉన్నారన్నారు. వీరందరికీ సవరణ ప్రక్రియ కింద నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు జారీ చేసిన 1,75,840 నోటీసులలో 1,75,753 నోటీసులను పంపిణీ చేసి విచారణ నిర్వహించినట్లు స్పష్టం చేశారు. నోటీసుల విచారణ ప్రక్రియను నవంబర్



26 నాటికి పూర్తి చేసి, నవంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.తొలగించ బడిన ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలు,గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో, సీఈఓ వెబ్‌సైట్‌లో అందుబా టులో ఉంచినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ప్రత్యేక ఎన్యూమరేషన్ ఫారమ్ ద్వారా తమ ప్రస్తుత నివాస పరిధిలోని ఈఆర్ఓ,ఏఈఆర్ఓ,బిఎల్ఓ లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు (ఫారమ్-18) పురోగతిపై కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6 నాటికి దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,09,942 ఫారమ్-18 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అందులో ఇప్పటివరకు 52,163 దరఖాస్తులను ఆమోదించామని, 2,353 దరఖాస్తులను నిబంధనల ప్రకారం తిరస్కరించా మని, మిగిలిన 55,426 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఈఆర్ఓ,ఏఈఆర్ఓ,బిఎల్ఓల స్థాయిలో వేగవంతంగా జరుగుతోందని తెలిపారు.నవంబర్ 20 నాటికి డ్రాఫ్ట్ రోల్ తయారీ పూర్తి చేసి,నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తా మని,డిసెంబర్ 30న ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా విడుదలవుతుందని అన్నారు.

మధ్యలో పెండింగ్‌లో ఉన్న కొత్త ఓటరు నమోదు (ఫారమ్-6), ఆక్షేపణలు (ఫారమ్-7), మార్పులు/చేర్పులు (ఫారమ్-8) దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుం టున్నామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నిబంధనల మేరకు నూతన పోలింగ్ కేంద్ర ఏర్పాట్లకు ప్రతిపాదనలు చేసినట్లు, ఇట్టి ప్రతిపాదనలపై అభ్యంతరాలు వుంటే వ్రాతపూర్వ కంగా శనివారం లోగా తెలపాలని కలెక్టర్ అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను చురుగ్గా భాగస్వాములను చేసి, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి విడిపోకుండా సహక రించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల డీటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పి పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, టీడీపీ పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, బిజెపి పార్టీ ప్రతినిధి వి.రాజేష్,బిఆ ర్ఎస్ పార్టీ ప్రతినిధులు బి.వేణుగోపాల్, మంకెన రమేష్,సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్.ప్రకాష్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఏ. విప్లవ కుమార్, ఐఎన్సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, అధికారులు,తదిత రులు పాల్గొన్నారు.

రష్యా, ఉక్రెయిన్ చర్చల్లో కీలక పురోగతి

మొదటిపేజీ తరువాయి..

దృక్పథంతో అత్యంత భారీ స్థాయిలో యుద్ధ ఖైదీలను విడుదల చేసేందుకు అంగీకారం కుదరడం ఈ చర్చల్లో సాధించిన ప్రధాన సానుకూల పరిణామమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు, యూఎస్ ప్రతినిధి జారెడ్ కుష్నర్ తెలిపారు. విడుదల చేయనున్న ఖైదీల సంఖ్యను గురువారం ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తదుపరి దౌత్యపరమైన చర్యల్లో భాగంగా కుష్నర్, అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్‌లు రేపు మాస్కో వెళ్లి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్నారు. ఆ తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశమై, అబుదాబి చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన కీలక అంశాలను ఆయనతో పంచుకోనున్నారు.దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న రష్యా- ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికేందుకు ట్రంప్ పరిపాలన తన దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. చర్చల అనంతరం అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ కలిసి గురువారం మాస్కోకు



వెళ్లనున్నారు. యుద్ధ ముగింపు దిశగా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ముఖాముఖి చర్చలు జరపనున్నారు. ఆ తర్వాత, ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశం కానున్నారు. అబుదాబిలో రష్యా, ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధి బృందాల మధ్య రెండు రోజుల పాటు చర్చలు జరిగిన నేపథ్యంలో బుధవారం ఈ ప్రకటన వెలువడింది. ప్రస్తుతం జరుగుతున్న ఈ చర్చలు మానవతా సహాయ చర్యలను వేగవంతం చేయడం, ఖైదీల విడుదల, చర్చల్లో యూరోపియన్ దేశాలను కూడా భాగస్వాములను చేయడంపై ప్రధానంగా దృష్టి సారిస్తామని కుష్నర్ తెలిపారు. ఇదిలా ఉండగా, బుధవారం జరిగిన చర్చలు కేవలం రెండు గంటల లోపే ముగిశాయి. ఈ చర్చల అనంతరం రష్యా ప్రధాన ప్రతినిధి వ్లాదిమిర్ మెడిన్స్కీ మాట్లాడుతూ, మాస్కో తన పాత వైఖరిలోనే కొనసాగుతున్నట్లు సంకేతాలిచ్చారు. “కొన్ని అంశాలపై మాకు పరస్పర అవగాహన కుదిరింది. మరికొన్నింటిపై ఇంకా భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ, ఈ చర్చలు కచ్చితంగా కొనసాగుతాయి” అని మెడిన్స్కీ అన్నారు. మరోవైపు, యుద్ధం ముగింపు దిశగా అమెరికా ప్రతినిధులకు కృషికి ఉక్రెయిన్ విదేశీ ఇంటెలిజెన్స్ చీఫ్ రుస్తెం ఉమెరోవ్ ధన్యవాదాలు తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో కీలక పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, రష్యా, ఉక్రెయిన్ పక్షాల మధ్య విభేదాలు ఇంకా కొనసాగుతున్నాయని, మాస్కో ఒక దృఢమైన సంప్రదింపుల వైఖరితో చర్చకు వచ్చిందని ఉక్రెయిన్ సంధానకర్త డేవిడ్ అరాఖమియా అన్నారు. “నేను 2022 నుంచి ఈ ప్రక్రియలో ఉన్నాను, ఇప్పటివరకు జరిగిన చర్చల్లో ఇది అత్యంత కఠినమైన వాటిలో ఒకటి అని నేను కచ్చితంగా చెప్పగలను” అని అరాఖమియా అన్నారు. కాగా, ట్రంప్ పరిపాలన అనుసరిస్తున్న చర్చల విధానంపై యూరోపియన్ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ట్రంప్ ఇటీవల చేసిన ప్రకటనల్లో మాస్కోకు అనుకూలంగా కొన్ని కీలక రాయితీలు ఉన్నాయని సీఎన్ఎన్ పేర్కొంది.

ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ఆదిలాబాద్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

రూ.57.85 కోట్లతో నిర్మించి న ఐటీ టవర్ ప్రారంభం

ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

3 వేల ఎకరాల్లో ఇండస్ట్రి యల్ కారిడార్ ఏర్పాటు

త్వరలో విమానాశ్రయ ని ర్మాణానికి శంకుస్థాపన

స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ల క్ష్యం

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 11,(ప్రజా జ్యోతి); ఆదిలాబాద్‌ను ఐటీ, పారి శ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసి, స్థానిక యువతకు వి స్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





తెలిపారు.బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ.58.85 కోట్లతో నిర్మించి న నూతన ఐటీ టవర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, నిధుల కొరతతో నిలిచిపోయిన ఐటి టవర్ నిర్మాణాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకా రంతో పూర్తి చేసి అందుబా టులోకి తీసుకొచ్చామని తె లిపారు. యువత ఉద్యోగా ల కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లకుండా స్థానికం గానే ఉపాధి పొందేలా ఐటీ సంస్థలను తీసుకొస్తున్నామ ని పేర్కొన్నారు.ఐటీ టవర్ లో టాస్క్ శిక్షణ కేంద్రం, ఇం క్యుబేషన్ హబ్ ఏర్పాటు చే శామని తెలిపారు. ఎన్టీటీ డే టాలో 300 మంది, ఎన్ ల్యాబ్స్‌లో 250 మంది, వై డర్ సాఫ్ట్‌వేర్‌లో 20 సీట్లు, పోస్టిట్ ఏఐలో 50 మందికి ఉపాధి కల్పించేలా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిం చాయని వెల్లడించారు. స్థా నిక యువతకు సాంకేతిక నై పుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉ ద్యోగాలు కల్పిస్తామని చె ప్పారు. ఆదిలాబాద్‌లో 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియ ల్ కారిడార్ ఏర్పాటు చేయ నున్నట్లు మంత్రి ప్రకటించా రు. తొలివిడతలో 2 వేల ఎ కరాలు, రెండో విడతలో మ రో వెయ్యి ఎకరాలు సేకరిం చేందుకు చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. ఆదిలా బాద్‌లో విమానాశ్రయం ఏ ర్పాటుకు ముఖ్యమంత్రి ప్ర త్యేక చొరవ తీసుకుంటు న్నారని, భూసేకరణ, అను మతుల ప్రక్రియను వేగవం తం చేసి త్వరలో శంకుస్థాప న చేసేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. విమానాశ్ర యం అందుబాటులోకి వస్తే ఐటీ, పారిశ్రామిక రంగాల అ భివృద్ధికి మరింత ఊతం ల భిస్తుందని పేర్కొన్నారు. గ తంలో మూతపడిన సిమెం ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా (సీసీఐ) పరిశ్రమను తి రిగి ప్రారంభించేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని తెలి పారు. సాంకేతిక, విధానపర మైన సమస్యలను పరిష్క రించి పరిశ్రమ పునరుద్ధరణ కు చర్యలు తీసుకుంటామ ని చెప్పారు.హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగాన్ని ద్వితీయ, తృతీయ శ్రేణి నగ రాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే ప్రభుత్వ సం కల్పమని మంత్రి స్పష్టం చే శారు.ఈ సందర్భంగా ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, ఐ టీ టవర్ ప్రారంభం జిల్లా యువత భవిష్యత్తుకు ఎం తో మేలు చేస్తుందని అన్నా రు. విమానాశ్రయం, జాతీ య రహదారులు, రైల్వే, సీ సీఐ పునరుద్ధరణ వంటి ప్రా జెక్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాం క్షించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఐటీ టవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావ కాశా లు పెరుగుతున్న నేపథ్యం లో మరో ఐటీ టవర్ మం జూరు చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఆదివాసీ, వె నుకబడిన ప్రాంతాల అభి వృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రా ధాన్యం ఇవ్వడం అభినంద నీయమన్నారు. ఐటీ, పారి శ్రామిక సంస్థల్లో స్థానిక ఆది వాసీ యువతకు ఉద్యోగా ల్లో ప్రాధాన్యం కల్పించాలని, ఈ ప్రాంతంలో విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సెక్రటరీ లు అను దీప్, శశాంక్, అదనపు కలె క్టర్లు ఎస్. రాజేశ్వర్, ఆర్. ఎ స్. చిత్రు, ఎస్పీ అఖిల్ మ హాజన్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అ నూష, మార్కెట్ కమిటీ చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఐటీ శాఖ అధికారులు, పరిశ్రమల ప్ర తినిధులు, వివిధ శాఖల అ ధికారులు తదితరులు పా ల్గొన్నారు.

దిల్లీలో భారత్ మ్యూజియం

మొదటిపేజీ తరువాయి..

రుణ హామీ పథకాల పొడిగింపు ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలలో ఉన్నాయి. న్యూదిల్లీలోని చారిత్రాత్మక నార్త్ , సౌత్ బ్లాక్ భవనాలను ఉపయోగిస్తూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ‘యుగే యుగీన్ భారత్ మ్యూజియం’ను అభివృద్ధి



చేయడానికి కేబినెట్ రూ. 3,230 కోట్లు మంజూరు చేసింది. భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, వేల సంవత్సరాల చరిత్రను ఒకే ప్రాంగణంలో ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ మ్యూజియం ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో రవాణా అనుసంధానాన్ని పెంచేందుకు రూ. 2,390 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు విస్తరణకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఈ నూతన కారిడార్ నోయిడాలోని సెక్టార్ 51 నుండి గ్రేటర్ నోయిడాలోని సెక్టార్ 4 వరకు సుమారు 8.5 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది.రాబోయే రబీ సీజన్‌లో రైతులకు సకాలంలో, రాయితీ ధరలకే ఎరువులు అందుబాటులో ఉంచేందుకు కేబినెట్ రూ. 62,370 కోట్లను ఆమోదించిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా దేశంలోని కోట్లాది మంది రైతులకు ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది. చిన్న వ్యాపారాలను బలోపేతం చేసేందుకు ‘ప్రధాన మంత్రి ముద్రా యోజన’ కింద సూక్ష్మ యూనిట్ల కోసం ఉద్దేశించిన క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ను మరో ఐదేళ్లపాటు కొనసాగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సూక్ష్మ సంస్థలకు రుణ మద్దతు సులభతరం చేసేందుకు ఈ ఫండ్‌కు రూ. 5,000 కోట్లు కేటాయించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళా పారిశ్రామికవేత్తలు కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు మద్దతుగా నిలిచే ‘స్టాండ్-అప్ ఇండియా’ పథకం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ను కూడా మరో ఐదేళ్లపాటు పొడిగించారు. ఈ కేటాయింపు కోసం ప్రభుత్వం రూ. 4,111 కోట్లను ఆమోదించింది. 2016 ఏప్రిల్‌లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2.75 లక్షల మందికి పైగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలకు ఈ రుణాలు అందించారు. ఉత్పాదక, సేవా, వాణిజ్య రంగాలు లేదా వ్యవసాయ అనుబంధ రంగాల్లో సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ సంస్థలను స్థాపించడానికి గాను, ప్రతి షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు శాఖ నుంచి కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ లబ్ధిదారునికి, కనీసం ఒక మహిళకు రూ.10 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రుణాలు అందించడమే లక్ష్యంగా ఈ స్టాండప్ ఇండియా పథకం పనిచేస్తుంది. తక్కువ వడ్డీకి ఇచ్చే ఈ రుణాలకు గరిష్ఠంగా 18 నెలల వరకు మారటోరియం పీరియడ్ ఉంటుంది. అయితే ఈ రుణాలను 7 సంవత్సరాల్లోపు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణ మొత్తంలో 85 శాతానికి క్రెడిట్ గ్యారెంటీ లభిస్తుంది. దీని ప్రామాణిక గ్యారెంటీ ఫీజు 0.50 శాతంగా ఉంటుంది.

ప్రైవేట్ కు దీటుగా సర్కార్ బడులు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించడంతో పాటు డిజిటల్ తరగతులు, ఆధునిక బోధనా పద్ధతులు, ప్రత్యేక శిక్షణ పొందిన ఉ పాధ్యాయులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ పాఠశాలలు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేస్తాయని వివరించారు. విద్యార్థులకు యూనిఫాం, షూస్, టై, పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు అందించడంతో పాటు ఇంటి నుంచి స్కూల్‌కు, తిరిగి ఇంటికి చేరుకునేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందని చెప్పారు.

ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా పాఠశాలలోనే అందిస్తామని పేర్కొన్నారు. మరోవైపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలను ఒక్కొక్కటి సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో కలిసి చదువుకునేలా వీటిని రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి వీటిలో అనేక పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ఆంధ్రాకు నీళ్లు తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకు?



మొదటిపేజీ తరువాయి..

1996లో ఇక్కడ నుండే తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల గురించి కేసీఆర్ మాట్లాడారని తెలిపారు. తెలంగాణ ఏర్పడగానే 46వేల చెరువులకు కేసీఆర్ జీవం పోశారని వెల్లడించారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ వాళ్లు ప్రచారం చేశారని, అడ్డగోలుగా బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆయన మండిపడ్డారు. “ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకు” అని కేటీఆర్ ప్రశ్నించారు. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ నాయకులు.. బోగస్ మాటలతో ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఏపీలో చంద్రబాబు నాయుడు 700 కిలోమీటర్లు నీళ్లు పారించారని, తెలంగాణలో మాత్రం చెరువులు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. గోదావరి పారే ఈ ప్రాంతంలో కరువు ప్రకటన పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని మరోసారి దుయ్యబట్టారు. ప్రజల దృష్టి మరల్చేందుకే కరువు పేరుతో కాంగ్రెస్ నేతలు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర సమస్యలు పట్టడంలేదు, కానీ తన గడ్డంపై ఫికర్ ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గడ్డం గురించి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ ఉంటే నీళ్ల జాతర ఉండేదని, రైతు కష్టం తెలిసిన నాయకుడని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నీటి పన్ను కూడా రద్దు చేసి, 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించారని అన్నారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి ప్రాజెక్టులను పూర్తిచేశారన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరవాత సంక్షేమ పథకాలను అటకెక్కించారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను నిలిపివేశారని, మూడుసార్లు రైతు బంధు కూడా ఎగ్గొట్టారని ఆరోపించారు. కేసీఆర్ త్వరలోనే వస్తారని, అన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తారని చెప్పారు. నిర్మల్‌లో నేతలు పార్టీ మారినా కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌ను వీడలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు సంక్షేమం కన్నా రాజకీయమే ముఖ్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నిర్మల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో కేటీఆర్ ప్రసంగించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదని పాలకులు తెచ్చిన కరవని ఆరోపించారు. పట్టిసీమ దగ్గర ఏపీ నీళ్లు ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి దగ్గర రేవంత్ ఎందుకు ఎత్తిపోయడం లేదన్నారు. ఆంధ్రాకు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు, నీళ్లపై పట్టింపు లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ రైతుల కోసం కేసీఆర్ సదర్మాట్ డ్యాం కట్టినా కాంగ్రెస్‌కు, దాన్ని వినియోగించుకోవడం రావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు నిజాంసాగర్‌కు ఎత్తిపోస్తే, ఎల్‌నినో వచ్చినా ఇన్ని తిప్పలు వచ్చేవి కాదన్నారు. రైతుల కన్నీళ్ల కన్నా తన గడ్డంమీదే ముఖ్యమంత్రికి దృష్టి ఎక్కువగా ఉందని కేటీఆర్ ఆక్షేపించారు. ఎల్‌నినో గురించి సీఎం రైతులకు ధైర్యం చెప్పడం లేదని, కరోనా సమయంలో కేసీఆర్ అందరికీ అండగా నిలిచారని వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఊళ్లో నాటకాలు వేయాలని ముఖ్యమంత్రి చెప్తున్నారని, నాటకాలు, ఉపన్యాసాలతో రైతుల కడుపు నిండదన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని గూడేలను కేసీఆర్ గ్రామపంచాయతీలు చేశారని కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని 4.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారన్నారు. తాము ప్రతి గ్రామానికో ట్రాక్టర్ కొనిస్తే, వాటికి డీజిల్ పోయడానికి కూడా కాంగ్రెస్‌కు చేతకావడం లేదన్నారు. మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్లు అప్పుచేసిందని ఆరోపించారు. అమ్మఒడి వాహనాలు, గర్భిణులు, బాలింతలకు ప్రసూతి సహాయం ఆపేశారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే విద్యా భరోసా ఇస్తామని, ఇప్పుడు రూ.12 వేల కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ బాకీలుపెట్టారని ఆరోపించారు. ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను రేవంత్ ప్రభుత్వం ఆగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు, రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. సంక్షేమాలన్నీ ఆపేశారని, ఆ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్లాయని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ మాయమైందని, కేసీఆర్ కిట్ ఆగమైందన్నారు. బ్యాంకు రుణాలు వెంటనే రీ షెడ్యూల్ చేయాలని సభా వేదికగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన రైతు రుణమాఫీ కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నిర్మల్‌కు బీజేపీ ఎమ్మెల్యే ఏమీ చేయలేదని కేటీఆర్ ఆరోపించారు.

మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు తీవ్ర అస్వస్థత

మొదటిపేజీ తరువాయి..

సందీప్ సేథ్ ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే, ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెంటనే ఆయన్ను దిల్లీ ఎయిమ్స్‌కు తరలించినట్లు వర్గాలు తెలిపాయి. ధన్‌ఖడ్‌ను ఆసుపత్రిలోని కార్డియో-న్యూరో సెంటర్‌లో చేర్పించారని, ప్రస్తుతం ఆయన కార్డియాలజీ విభాగం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఆయన ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. దీనిపై ఎయిమ్స్ ఆస్పత్రి యంత్రాంగం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గత రెండేళ్లుగా ఆయన పలుమార్లు స్పృహ కోల్పోవడం, మూర్ఛపోవడం లాంటివి జరిగినట్లు తెలుస్తోంది. 2025 మార్చిలో ఛాతీ నొప్పి రావడంతో ధన్‌ఖడ్‌ను ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో చేర్పించారు. అనంతరం ఆయనకు యాంజియోప్లాస్టీ జరిగింది. మళ్లీ అదే ఏడాది జూన్‌లో నైనిటాల్‌లో అధికారిక పర్యటన సందర్భంగా, కుమాన్ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైనప్పుడు స్పృహ కోల్పోయారు. పార్లమెంటరీ మాజీ సహచరుడు మహేంద్ర సింగ్ పాల్‌ను కౌగిలించుకుంటున్నప్పుడు ఆయన స్పృహ కోల్పోయినట్లు కనిపించారు. జనవరిలో, ఇంట్లో వాష్‌రూమ్‌కు వెళ్తున్నప్పుడు ఆయన రెండుసార్లు స్పృహ కోల్పోయారు. ఉపరాష్ట్రపతి భవన్‌ను ఖాళీ చేసిన తర్వాత, ఆయన హరియాణాకు చెందిన రాజకీయవేత్త అభయ్ చౌతాలాకు చెందిన ఫామ్‌హౌస్‌లో నివసిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయనకు అధికారిక నివాసం కేటాయించలేదు. కాగా, ధన్‌ఖడ్ ఆగస్టు 2022 నుంచి జులై 2025 వరకు భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. అనంతరం ఆయన తన పదవికి రాజీనామా చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అయితే, జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అనంతరం విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఆయన రాజీనామాపై కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు అనుమానాలను వ్యక్తం చేశాయి. ధన్‌ఖడ్ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం సమస్య కాదని, దాని వెనుక లోతైన కారణాలున్నాయని ఆరోపించాయి. ధన్‌ఖడ్‌ది ముమ్మాటికి బలవంతపు రాజీనామానేనని కాంగ్రెస్ విమర్శించింది. ప్రధాని మోదీ సహృదయంతో ఉండాలని, రాజీనామాపై ప్రభుత్వం తరఫున వివరణ ఇప్పించాలని డిమాండు చేసింది. రైతు బిడ్డకు (కిసాన్ పుత్ర) కనీసం గౌరవమైన వీడ్కోలు కార్యక్రమమూ జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967